అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
హైదరాబాద్, అదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామరెడ్డి, కరీంనగర్, కొమరంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్ చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్నం
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన తెలుగు భాషపై ప్రావీణ్యం జిల్లాలో టీంను నడిపిన అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ క్రింది నెంబర్‌లకు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 209 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 07 శనివారం సెప్టెంబరు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-




హైడ్రా దూకుడును అడ్డుకునేవారు కనిపించడం లేదు. పైగా దీనిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సరికొత్త విజ్ఞప్తులు హైడ్రా ముందుకు వస్తున్నాయి. హైదరాబాద్ నగర పరిధిలోని కబ్జాకు గురైన చెరువులు, నాయకులు నిబంధనలను అతిక్రమించి చేపట్టిన నిర్మాణాల వివరాలను హైడ్రా దృష్టికి పలువురు తీసుకొస్తున్నారు. ఇందులో ఎక్కువగా బడా బాబులకు చెందిన నిర్మాణాలే ఉన్నాయి. అయితే వాటిపై హైడ్రా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నదేది ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో హైదరాబాద్ నగరానికి మణిహారంగా మారిన రామోజీ ఫిలిం సిటీపై తెరపైకి సరికొత్త ఆరోపణలు వస్తున్నాయి

**రామోజీ ఫిలిం సీటీపై నిర్మాణాలపై పలు ఆరోపణలు**

**హైడ్రా దృష్టికి సరికొత్త ఫిర్యాదులు బడా బాబులకు చెందినవే అధికం**

**అసైన్డ్ భూములు, చెరువులు, నాలాల ఆక్రమణలపై నెట్టింట హల్‌చల్**

**సర్కార్ చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్**

హైదరాబాద్, సెప్టెంబర్ 6, తెలంగాణ ఉద్యమ సమయంలో రామోజీ ఫిలిం సిటీని 1000 నాగళ్ళతో దున్నుతానని కేసీఆర్ శపథం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విషయాన్ని మర్చిపోయారు. పైగా మార్గదర్శి కేసులో జగన్ ఉరిమి వస్తుంటే.. రామోజీరావును జైలుకు వెళ్లకుండా కేసీఆర్ కాపాడారు..ఎన్ కన్వెన్షన్ సెంటర్ విషయంలోనూ నాగార్జున పై కేసీఆర్ ఇదే స్థాయిలో ఉదారత చూపారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాదులో ఆక్రమణలను పడగొడుతోంది. చెరువులు, బఫర్ జోన్లలో నిర్మించిన నిర్మాణాలను కూల్చేస్తోంది.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ మహానగరంలో హైడ్రా

మిగతా 2లో

తాత్కాలిక మరమ్మతులకు

## తక్షణ సాయం అందించాలి

**వరద నష్టంపై కేంద్రమంత్రిని కోరిన సీఎం రేవంత్‌రెడ్డి**

**విపత్తుల సమయంలో రాజకీయాలు ఉండవు**

**కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్**

2



వరద నష్టంపై సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి సమీక్షలో మరో కేంద్రమంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమై, వివిధ జిల్లాల్లో జరిగిన వరద నష్టాన్ని వివరించారు. రాష్ట్రంలో వరద నష్టం తీవ్రంగా ఉందని, తక్షణ సాయంతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులకు తగిన నిధులు కేటాయించాలని సీఎం కోరారు.

## అస్తమించిన ఉద్యమ కెరటం

**ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జిట్టా బాలక్రిష్ణారెడ్డి మృతి**

**నేడు సాయంత్రం అంత్యక్రియలు.**



2




## ఉత్కంఠకు తెర

**పిసిసి కొత్త సారథి మహేశ్‌కుమార్ గౌడ్**

**అధికారికంగా ప్రకటించిన ఏఐసీసీ**

**ధిష్టానానికి ధన్యవాదాలు: మహేశ్ కుమార్ గౌడ్**

కాంగ్రెస్ పార్టీలో కొంతకాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్‌ను ఏఐసిసి ప్రకటించింది. ఈ విషయాన్ని శుక్రవారం ఏఐసిసి అధికారికంగా ప్రకటించింది

2



ఉస్మానియా మెడికల్ కళాశాల

## అంటేనే ఒక బ్రాండ్

**ఆసుపత్రికి ప్రపంచంలో ఒక ప్రత్యేక గుర్తింపు**

**మంత్రి దామోదర రాజనర్సింహ**

**ఉస్మానియా'లో హాస్టల్ భవనాలకు శంకుస్థాపన**

2



### చందాదారులకు డిపాజిట్లు చెల్లించారా?

**మార్గదర్శిపై పత్రికల్లో యాడ్స్ ఇవ్వండి: హైకోర్టు**



చందాదారులకు డిపాజిట్లు చెల్లించారా? మార్గదర్శి ఫైనాన్షియర్స్ యాజమాన్యం తమ చందాదారులందరికీ డిపాజిట్ల తాలూకు నగదు తిరిగి చెల్లించిందో లేదో, ఎవరికైనా ఎగవేసిందో లేదో తెలుసుకునేందుకు వీలుగా తెలుగు, ఇంగ్లిష్, హిందీ పత్రికల్లో ప్రకటనలు ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది.

2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## ఉస్మానియా మెడికల్ కళాశాల అంటేనే ఒక బ్రాండ్

సుల్తాన్‌బజార్, సెప్టెంబర్ 6 : హైదరాబాద్ కోఠిలోని ఉస్మానియా మెడికల్ కాలేజీలో రూ.103 కోట్లతో మెన్స్, ఉమెన్స్‌కు వేర్వేరుగా నిర్మించనున్న వసతి గృహాల భవన సముదాయాల పనులకు శుక్రవారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .ఉస్మానియా మెడికల్ కళాశాల అంటేనే ఒక బ్రాండ్ అని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా హైదరాబాద్ ఉస్మానియా అంటే ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెలిపారు. అనంతరం ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో 284మంది ల్యాబ్ టెక్నీషియన్లకు నియామకపత్రాలు అందజేశారు.కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చోంగ్తూ, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, డీఎంఈ డాక్టర్ వాణి, డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీందర్‌నాయక్, ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర, టీజీఎంఎస్‌ఐడీసీ ఎండీ హేమంత్ బోర్కాడే, చీఫ్ ఇంజినీర్ దేవేందర్‌కుమార్, సూపరింటెండెంట్ ఇంజినీర్ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే డోములు కూల్చేస్తాం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయంపై ఉన్న మూడు టూంబ్స్‌ను కూల్చివేస్తామని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. గతంలో తాము టూంబ్స్‌ను కూల్చి వేస్తామని చెప్పిన మాటకు బరాబర్ కట్టుబడి ఉన్నామని, తప్పకుండా అధికారంలోకి రాగానే తప్పకుండా కూల్చి వేస్తామని తెలిపారు. గత ముఖ్యమంత్రి కెసిఆర్ జల్సా చేసే వ్యక్తి కాబట్టి పెద్ద పెద్ద గదులు తన కోసం కట్టించుకున్నారని, అయితే అధికారులు కూర్చునేందుకు మాత్రం చాలా ఇరుకు గదులు కట్టించారని విమర్శించారు. తాను తప్పని పరిస్థితుల్లో రాష్ట్ర సచివాలయానికి వెళ్లానని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఉన్న 9 అంతస్తుల్లో మూడు అంతస్తులు టూంబ్స్ ఉన్నాయని, మెడ కాయ మీద తలకాయ ఉన్నవాడు ఎవరైనా ఇలా కడతారా అని ఎద్దేవా చేశారు. సిబ్బంది కూర్చునేందుకు స్థలం లేదని, ప్రతి ఒక్కరూ తిట్టుకుంటూ పోతుంటారని అన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నడూ కేంద్ర మంత్రులను కలిసి సచివాలయంలో మాట్లాడింది లేదని తెలిపారు.

హెూటల్ హరిత ప్లాజాలో బండి సంజయ్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఇది రాజకీయాలు చేయాల్సిన సమయం కాదని, ప్రజల కోసం కలిసికట్టుగా పనిచేయాల్సిన సమయమని అన్నారు. సీఎంతో అన్ని విషయాలూ చర్చించామని, వరద నష్టాన్ని అంచనా వేసి సాయం ప్రకటించడం జరుగుతుందని అన్నారు. నివేదికలను పరిశీలించిన అనంతరం ఏపి, తెలంగాణకు కేంద్రం ఆర్థిక సహాయం ప్రకటిస్తుందని తెలిపారు. అలాగే ప్రస్తుతం కేంద్ర బృందాలు కూడా రాష్ట్రంలో పర్యటిస్తున్నాయని, నష్టాన్ని అంచనా వేసిన తర్వాత నిధుల కేటాయింపు ఉంటుందని చెప్పారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలంగాణను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారని చెప్పారు. అలాగే ఎన్డీఆర్ఎఫ్ నిధుల వినియోగానికి సంబంధించిన నిబంధనలు సడలించాలని రేవంత్ కోరారని, ప్రస్తుతం రాష్ట్రం వద్ద రూ.1340 కోట్ల ఎన్డీఆర్ఎఫ్ నిధులు ఉన్నాయని, దీనిపై కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుటుందని తెలిపారు. గత ప్రభుత్వం ఈ నిధులను వినియోగించుకోలేకపోయిందని, కానీ ఈసారి రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు ఉంటాయని, ప్రజలను ఆదుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు.

## అస్తమించిన ఉద్యమ కెరటం

యాదాద్రి భువనగిరి ,: తెలంగాణ ఉద్యమ కెరటం, భువనగిరి ప్రాంతంలో తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రూతలూగించి, విద్యార్థుల నుంచి ఉద్యోగుల వరకు అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని స్వరాష్ట్ర సాధన కోసం తనదైన శైలిలో పోరాటం సాగించిన జిట్టా బాలకృష్ణారెడ్డి నింగికెగిశారు. గత కొన్ని రోజులుగా ఆయన బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌తో సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తది శ్వాస విడిచారు.

జిట్టా బాలకృష్ణారెడ్డి అంతక్రియలు నేడు సాయంత్రం నిర్వహించనున్నట్లుగా తెలుస్తోంది. భువనగిరి శివారులోని మగ్దూంపల్లి దారిలో ఉన్న ఆయన వ్యవసాయ క్షేత్రం వద్ద అంత్యక్రియలు జరగనున్నట్లుగా తెలుస్తోంది. ఈ అంత్యక్రియలకు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, పలువురు మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపిపిలు జడ్పిటిసిలు అన్ని పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యే అవకాశం ఉంది.

## బుల్డోజర్లు పంపుతారా ?

పేరుతో రాష్ట్ర ప్రభుత్వం సృష్టిస్తున్న సంచలనం అంతా ఇంతా కాదు. ఇప్పటికే పాలు చెరువులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను పడగొట్టింది. నిర్మాణంలో ఉన్న కట్టడాలను నేల కూల్చింది. భవిష్యత్తులోనూ చెరువులను, కుంటలు, నాలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తోంది. సాక్షాత్తు దీనిని ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో హైడ్రా దూకుడును అడ్డుకునేవారు కనిపించడం లేదు. పైగా దీనిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సరికొత్త విజ్ఞప్తులు హైడ్రా ముందుకు వస్తున్నాయి. హైదరాబాద్ నగర పరిధిలోని కబ్జాకు గురైన చెరువులు, నాయకులు నిబంధనలను అతిక్రమించి చేపట్టిన నిర్మాణాల వివరాలను హైడ్రా దృష్టికి పలువురు తీసుకొస్తున్నారు. ఇందులో ఎక్కువగా బడా బాబులకు చెందిన నిర్మాణాలే ఉన్నాయి. అయితే వాటిపై హైడ్రా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నదేది ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో హైదరాబాద్ నగరానికి మణిహారంగా మారిన రామోజీ ఫిలిం సిటీపై తెరపైకి సరికొత్త ఆరోపణలు వస్తున్నాయి.రామోజీ ఫిలిం సిటీపై ఆరోపణలు కొత్త కాదు. అసైన్డ్ భూములు ఆక్రమించి ఫిలిం సిటీని నిర్మించారని అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో కొంతమంది పేదలకు ఆ భూములను పంపిణీ కూడా చేశారు. వీటిపై అప్పట్లో శంకర్రావు, గోనె ప్రకాష్ రావు వంటి వారు కోర్టులను ఆశ్రయించారు. రామోజీ ఫిలిం సిటీ విస్తరించిన ప్రాంతంలో చెరువులు ఉన్నాయట. రామోజీరావు నివసించిన భవనం పక్కనే అతిపెద్ద నాలా ఉందట. దానిని ఆక్రమించి భారీ నిర్మాణం చేపట్టారట. ఈ విషయాన్ని ఓ యూట్యూబ్ ఛానల్ నిర్వహించిన ముఖాముఖిలో ఓ సామాజికవేత్త బయటపెట్టారు. తెలంగాణ హైడ్రాకు చిత్తశుద్ధి ఉంటే ఆ నిర్మాణాలను కూడా పడగొట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతమైన వ్యాప్తిలో ఉంది. ఈ వీడియో ప్రసారమవుతుండగానే రామోజీ ఫిలిం సిటీ లో ఉన్న చెరువులను చూపిస్తుండడం విశేషం. మరి దీనిపై తెలంగాణ హైడ్రా ఎటువంటి చర్యలు తీసుకుంటుందో చూడాల్సి ఉంది. మరోవైపు తెలంగాణ హైడ్రా చేస్తున్న పనులను ఈనాడు అభినందిస్తోంది. హైదరాబాద్ నగరాన్ని ఆక్రమణలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దాలని కోరుతోంది. మరి ఇదే స్ఫూర్తిని తన ఫిలిం సిటీ లోని చెరువులను పరిరక్షించేందుకు ప్రయోగించాలని కోరుతుందా? హైడ్రా తీసుకునే చర్యలకు సమ్మతం తెలుపుతుందా? అనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది.

# 9 నెలల కాంగ్రెస్ పాలనలో మహిళలపై 1900 లైంగికదాడులు:



హైదరాబాద్: రాష్ట్రంలో హత్యాచారాలు నిత్యకృత్యమయ్యాయని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో మహిళలపై 1900 లైంగికదాడులు జరిగాయని చెప్పారు. ముఖ్యమంత్రి వద్దే హెూం శాఖ ఉన్నప్పటికీ.. ప్రతి రోజూ 2 హత్యలు, 4 మానభంగాలు అన్నట్టుగా పరిస్థితి తయారయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు నేతృత్వంలోని తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కోవా లక్ష్మి, ముఠా గోపాల్‌తో కూడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే బృందం హైదరాబాద్ గాంధీ దవాఖానలో చికిత్స పొందుతున్న ఆదివాసీ మహిళను పరామర్శించింది. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో మహిళలకు భద్రత కరువైందన్నారు. బాధితురాలికి రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో మహిళల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. గత పదేండ్లు తెలంగాణను కేసీఆర్ అద్భుతంగా పరిపాలించారు. శాతిభద్రతలను పటిష్టంగా అమలు చేశారు. ఇప్పుడు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రతిష్ఠ మసకబారుతున్నదని చెప్పారు. స్మగుల్డ్ వెపన్స్ బయటపడుతున్నాయి. ఒకప్పుడు బీహార్‌లో ఉండే నాటు తుపాకులు.. తెలంగాణలో రాజ్యమేలుతున్నాయి. కేంద్ర హెూంశాఖ జోక్యం చేసుకుని రాష్ట్రంలో రక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. పోలీసులను ప్రభుత్వం పనిచేయనీయట్లేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఫేక్ ఎన్‌కౌంటర్లు చేస్తున్నదని ఆరోపించారు.వరద విపత్తు సహాయం అందించడంలో, లా అండ్ ఆర్డర్, రుణమాఫీ, విద్యా వ్యవస్థను నడిపించడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. మొత్తానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడని విమర్శించారు. ఎంత సేపూ ప్రతిపక్షాలను వేధించడం, అక్రమ కేసులు పెట్టడం తప్ప పాలనను గాలికి వదిలేశాడన్నారు. మహిళను పరామర్శించడానికి సీఎం రేవంత్‌కు సమయం దొరకడం లేదా అని ప్రశ్నించారు. కాగా, రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహిళలపై దాడులు జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి కనీసం స్పందించడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో మహిళలకు భద్రత లేదు, భరోసా లేదని విమర్శించారు.

## ఉత్కంఠకు తెర

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో కొంతకాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్‌ను ఏఐసిసి ప్రకటించింది. ఈ విషయాన్ని శు క్రవారం ఏఐసిసి అధికారికంగా ప్రకటించింది. ఈమేరకు కెసి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం మహేశ్‌కుమార్ గౌ డ్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, ఎమ్మెల్సీగా ఉన్నారు. తెలంగాణ పిసిసి పదవిని బిసిలకు ఇ వ్వాలని నిర్ణయించిన అధిష్టానం, ఇందుకోసం మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్ పేర్లను పరిశీలించింది. వీరిరువురికి సంబంధించి పార్టీ కీలక నేతల నుంచి అభిప్రాయం తీసుకొని చివరకు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్‌ను ఖరారు చేసింది. రెండు వారాల క్రితమే ఈ ప్రక్రియ పూర్తి కాగా, శుక్రవారం అధికారిక ఉత్తర్వులను అధిష్టానం జారీ చేసింది. అ యితే వివిధ సామాజిక కోణాల్లో అధ్యక్షుడి ఎంపికపై చర్చలు జరిగాయి. ఇటీవల ఏఐసిసి అధ్యక్షు డు మల్లికార్జున ఖర్గే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహు ల్ గాంధీలు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భ ట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలతో ఇ టీవల ఢిల్లీ వేదికగా ప్రత్యేకంగా చర్చించారు. ఈ చర్చలో బిసి సామాజిక వర్గానికి చెందిన నేతకు పి సిసి పదవిని కట్టబెట్టాలన్న తుది నిర్ణయానికి వచ్చి న ఏఐసిసి మహేశ్ కుమార్‌కు బాధ్యతలు అప్పగించింది.

అధిష్టానానికి ధన్యవాదాలు: మహేశ్ కుమార్ గౌడ్

తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించినందుకు మహేశ్ కుమార్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 'తనపై అత్యంత నమ్మకంతో తనకు కీలకమైన టిపిసిసి అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి ఆయన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, పార్లమెంట్ ప్రతి పక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కే.సి వేణుగోపాల్, ఏఐసిసి ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులకు, ఎంపిలకు, ఎమ్మెల్సీలకు, దన్యావాదులు తెలిపారు

## తాత్కాలిక మరమ్మతులకు తక్షణ సాయం అందించాలి

హైదరాబాద్: రాష్ట్రంలో నెలకొన్న వరద విపత్కర పరిస్థితులపై ఖమ్మంలో పర్యటించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, అనంతరం సచివాలయానికి చేరుకున్నారు. అక్కడ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాధారంగా స్వాగతించి, కేంద్రమంత్రికి వరద విలయంపై వివరించారు. ఆయన వెంట మరో కేంద్రమంత్రి బండి సంజయ్, పలువురు రాష్ట్ర మంత్రులు ఉన్నారు. వరద తాకిడితో అల్లాడిన ఖమ్మం, పాలేరు, మధిర ప్రాంతాల్లో పర్యటించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అనంతరం సచివాలయం చేరుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాధర స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. వరద నష్టంపై సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి సమీక్షలో మరో కేంద్రమంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమై, వివిధ జిల్లాల్లో జరిగిన వరద నష్టాన్ని వివరించారు. రాష్ట్రంలో వరద నష్టం తీవ్రంగా ఉందని, తక్షణ సాయంతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులకు తగిన నిధులు కేటాయించాలని సీఎం కోరారు. సుమారు రూ.5,438 కోట్ల నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు.ఎన్డీఆర్ఎఫ్ నిధుల విడుదల విషయంలో మార్గదర్శకాలను సడలించాలని కేంద్ర మంత్రిని రేవంత్ రెడ్డి కోరారు. ఏపీకి ఎలాంటి సాయం చేస్తారో తెలంగాణకూ అదే స్థాయిలో చేయాలని, రెండు రాష్ట్రాలనూ ఒకే విధంగా చూడాలని సీఎం కోరారు. సచివాలయంలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్?కు వరద ప్రభావం, నష్టాన్ని ముఖ్యమంత్రి, అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఫోటోలతో వివరించారు. పలు జిల్లాల్లో ఒక్కరోజే 40 సెంటిమీటర్ల వరకు వర్షం కురిసిందని, వరద ప్రభావిత జిల్లాల్లోని గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉందని సీఎం చెప్పారు. రోడ్లు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని రాకపోకలు స్తంభించాయని ముఖ్యమంత్రి కేంద్రమంత్రికి వివరించారు.విపత్తుల సమయంలో ప్రజలకు సాయం చేయడంలో పార్టీలు, రాజకీయాలు ఉండవు : ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందన్న ఆయన, పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని వివరించారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10 వేలు పంపిణీ చేస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం చెప్పారు. విపత్తుల సమయంలో ప్రజలకు సాయమందించే విషయంలో పార్టీలు, రాజకీయాలు ఉండవని కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తురాష్ట్రస్థాయి పోటీల నిర్వహణ అభినందనీయం ఎంఎల్ ఏ బి ఎల్ ఆర్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** మిర్యాలగూడలోని ఎన్ ఎస్ పి క్యాంప్ డీఎస్సీ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నల్గొండ బ్యాడ్మింటన్ అసోసియేషన్, మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అండర్ 11 బాల బాలికల బ్యాడ్మింటన్ పోటీలముగింపు మహోత్సవానికి హాజరైన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి . బి ఎల్ ఆర్ విజేతలకు బహుమతులు అందజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ ఏదైనా తమకు నచ్చిన క్రీడలో చిన్నతనం నుంచే శిక్షణ పొందుతూ నిరంతర సాధన చేస్తే భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి పోటీల నిర్వహణ వల్ల చిన్నారుల్లో క్రీడలపై ఆసక్తి పెరుగుతుంది అన్నారు. అనంతరం విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు .. ఈ



కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రశాంత్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అంజయ్య, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తోట రంగారావు, పి నవీన్ కుమార్, బ్యాట్ మెంబర్ యు వి ఎన్ బాబు, జిల్లా కోచ్ మారబోయిన రామకృష్ణ, నేతి రాహుల్ సాంకృత్యాన్ ,పలు జిల్లాల కార్యదర్శులు కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు...

# హెచ్ఐవీ కేసులను తగ్గించేందుకు కృషి చేయాలి.

### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.

**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :** హెచ్ఐవి కేసులను తగ్గించేందుకు వైద్య ఆరోగ్య శాఖ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. ప్రత్యేకించి కేసులు ఎక్కువగా వచ్చేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలపై దృష్టి సారించాలని సూచించారు.గురువారం అయన జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన, చికిత్స కోసం ఉద్దేశించిన తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా జిల్లాకు కేటాయించిన "సంచార సమీకృత హెచ్ఐవి పరీక్ష వాహనాన్ని" జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు, వాహన సౌకర్యం లేని ప్రాంతాలలో హెచ్ఐవి కేసుల గుర్తింపు, బాధితులకు చికిత్స అందించేందుకు ఈ వాహనం బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే ప్రజలు హెచ్ఐవి బారిన పడకుండా కౌన్సిలింగ్ చేయడం, అవగాహన తీసుకు వచ్చేందుకు గ్రామీణ ప్రాంతాలకు ఒక మంచి అవకాశమని, ఈ వాహనం ద్వారా ఎయిడ్స్ పై అవగాహనతో పాటు, చికిత్స, అలాగే కౌన్సిలింగ్, రక్త పరీక్షలు వంటివి నిర్వహించడం జరుగుతుందని, ఎక్కడైనా పాజిటివ్ కేసులు వస్తే చికిత్స అందించడానికి అవకాశం ఉందని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ఎయిడ్స్ పాజిటివ్



సోకినట్లయితే ముందే గుర్తించి చికిత్స అందిస్తే బిడ్డకు నెగటివ్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కాగా ఈ సంచార సమీకృత హెచ్ఐవి ఎయిడ్స్ పరీక్ష వాహనాన్ని రాష్ట్రంలోని 10 జిల్లాలకు కేటాయించగా, అందులో నల్లగొండ జిల్లా ఒకటి. దీనిని దృష్టిలో ఉంచుకొని హెచ్ఐవి ఎయిడ్స్ పాజిటివ్ కేసులు తగ్గించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది కష్టపడి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ అరుంధతి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, జిల్లా ఎయిడ్స్ ప్రాజెక్టు మేనేజర్ సుధాకర్, సూపర్వైజర్ సంపతయ్య, పాల్గొన్నారు.

# గ్రామ సెక్రెటరీగా పనిచేసిన కిరణ్ కుమార్ కి, ప్రాథమిక పాఠశాల హెచ్చెం గా పనిచేసిన హరీష్ కి సన్మానం

**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రసులాబాద్ గ్రామంలో గ్రామ సెక్రెటరీ, గ్రామ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సెక్రెటరీగా పనిచేసిన కిరణ్ కుమార్ కి ప్రాథమిక పాఠశాల హెచ్చంగా పనిచేసిన హరీష్ కి సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ గ్రామంలో ఐదు సంవత్సరాలు కాలం పని చేసి వారు సెక్రెటరీ కిరణ్ గ్రామ అభివృద్ధిలో ఎంతో కృషిచేసి గ్రామంలో ఆదర్శ గ్రామంగా తీసుకెళ్లి గ్రామ బెస్ట్ గ్రామపంచాయతీ అవార్డు కూడా దక్కించుకోవడం జరిగింది. గ్రామానికి ఎన్నోఅవార్డ్స్ కూడా రావడం జరిగింది. వారి సేవలు మా గ్రామానికి అందించినందుకు వారికి గ్రామం తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ వారికి ఘనంగా సన్మానించడం జరిగింది. స్కూల్ హెచ్ఎం హరీష్ సార్ మా గ్రామంలో పనిచేశారు స్కూలు డెవలప్మెంట్ కార్యక్రమాలలో విద్యార్థులకు మంచి విద్యను అందించడంలో ఎంతో కృషి చేశారు. అటు విద్యార్థులతో ఇటు విద్యార్థి తల్లి దండ్రులతో ప్రేమానురాగాలతో ఉంటూ విద్యార్థులకు మంచి విద్యను అందించడం జరిగింది. వారు స్కూలు కూడా ఉత్తమ స్కూల్ అవార్డును కూడా తీసుకురావడం జరిగింది. స్కూల్ పిల్లలకు చదువుతోపాటు ఆటలు పాటలు పిల్లలకు నేర్పించడం జరిగింది వారిని వారి సేవలను ఎప్పుడూ మా గ్రామం మర్చిపోలేరు వారికి గ్రామం తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు వారికి కూడా ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పంచాయతీ సెక్రెటరీ బాల్ నరసింహ, మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి స్కూల్ టీచర్ రమేష్, మాజీ వార్డు నెంబర్స్ రాములు, రజిత, భవాని, సునీత, శ్రవణ్, స్కూల్ చైర్మన్ భాగ్యలక్ష్మి, గ్రామ ప్రజలు వెంకటేశం, కనకయ్య, సుదర్శన్, అశోక్, యాదయ్య, అనిల్, సంతోష్, కనకయ్య, కిరణ్, రాజు, శ్రీకాంత్, అజయ్, ప్రశాంత్, గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో.

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ స్థానిక కోదండ రామాలయంలో వినాయక చవితి సందర్భంగా ప్రజలకు మట్టి వినాయకుల ప్రతిమలు పంపిణీ జరిగినది. 200 విగ్రహాలు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో లయన్స్ సహస్ర ప్రెసిడెంట్ సిరందాసు శివపార్వతి, డిసి రాధా రాణి, డిసి మోర



శ్రీదేవి, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ సముద్రాల వరజ, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ వనం యాదమ్మ, పాస్ట్ ప్రెసిడెంట్ గాజుల ఉషారాణి, పానుగంటి చంద్రకళ గారు చెరుపల్లి జయలక్ష్మి, డిసి సిరందాసు సుదర్శన్, ఆలయ పూజారి శ్రీను అయ్యగారు తదితరులు పాల్గొన్నారు.

# బౌరంపేట్ ప్రాథమిక పాఠశాల లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ ం



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ లోని బౌరంపేట్ ప్రాథమిక పాఠశాలలో బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల ను ఘనంగా సన్మానించి బహుమతులు ప్రదానం చేసారు కృష్ణారెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ పూర్వ ఉపాధ్యాయులైన భారత మాజీ రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని ప్రతి ఏటా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది. గురువులేని విద్య గుడ్డివిద్య ఎవరు ఎంతటి స్థాయికి ఎదగాలన్నా దానికి ఉపాధ్యాయులు నేర్పిన ఉత్తమ పాఠాలే, వారు ఆశించేది కేవలం తన దగ్గర విద్యనేర్చుకున్న విద్యార్థి ఉన్నత స్థాయి కి చేరాడంటే అంతకుమించి ఆనందం వారికి ఇంకొకటి ఉండదని కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు ప్రభావతి, ఉన్నత పాఠశాల పధానోపాధ్యాయులు రాంరెడ్డి జయేశ్వర్ ఎస్ఎంసి వైస్ చైర్మన్ బల్వంత్ రెడ్డి పాల్గొన్నారు

# గృహ జ్యోతి విద్యుత్ మీటర్ కు దరఖాస్తు చేసుకోండి

### మండల విద్యుత్ శాఖ అధికారిచిరంజీవి

**అక్షర విజేత నెక్కొండ**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యుత్ శాఖ అధికారి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకంలో భాగంగా ఇల్లు నిర్మించుకుని విద్యుత్ మీటర్ లేని నిరుపేదలకు కేవలం జి ఎస్ టి తో కలిపి రూ.938లకే కరెంట్ మీటర్ అందిస్తుందని అన్నారు. బిపిఎల్ కిందకి వచ్చే వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఎక్కడికో మీ సేవకు వెళ్లాల్సిన అవసరం లేదని, చాలాన కట్టాల్సిన పనిలేదన్నారు. దరఖాస్తు చేసుకునేవారు రేషన్ కారు, ఆధార్ కార్డు నకలు కాపీ, చెల్లించి రశీదు తీసుకుంటే విద్యుత్ అనుమతి సదుపాయం కల్పిస్తామన్నారు. ఈనెల 17న ప్రారంభమయ్యే గృహ జ్యోతి పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధించిన పూర్తి వివరాలకు సబ్ స్టేషన్ కార్యాలయ సహాయక ఇంజనీర్ ను సంప్రదించాలని సూచించారు.

# మృతుని కుటుంబాని ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ గ్రామ కమిటీ



**అక్షర విజేత నర్సంపేట**ఇటీవల అకాల మరణం చెందిన దండు సాంబయ్య కుటుంబంలో పరమాసించి 50 కేజీల బియ్యం సాయం చేసిన గురజాల గ్రామ బిఆర్ఎస్ కమిటీఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అద్యక్షుడు చిన్నపెళ్లి నర్సింగం,క్లస్టర్ ఇంచార్జి మోటురి రవి,నామాల సదానందం,మాజీ ఉప సర్పంచ్ కంకణాల రాజు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్రీ కుమారస్వామి,మర్ద నవీన్,సంగెం శ్రీకాంత్,ముచింపుల నర్సయ్య,దుడేల ప్రకాష్,కోక్కు సదానందం,కోక్కు రామరాజు,గోడిశాల అశోక్,ఆకుల అశోక్,ముచింపుల చిన్న రవి,కోక్కు రాజమౌళి, తదితరులు ఉన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## విలేఖరి...

అవిశ్రాంత అక్షర కర్షకుడు
అలుపెరుగని కలం కార్మికుడు
విలేఖరంటే .........
లక్ష్యసాధనలో గురితప్పని విలుకారుడు !!!

విత్తుని మొలకెత్తించడానికి
రైతు తన శ్రమను ధారపోసినట్లు
వార్తను సేకరించడానికి
విలేఖరి తనలోవున్న
సర్వశక్తులూ ఉపయోగిస్తాడు !
అక్షరానికి జీవమివ్వడానికి
కవి ప్రసవవేదన పడినట్లు
వార్తను వెలిగించడానికి
విలేఖరి లోలోపల దగ్ధమౌతుంటాడు !
శాంతి భద్రతల రక్షణకు
పోలీసులు నిరంతరం శ్రమించినట్లు
వార్తా విశేషాల సేకరణకు
విలేఖరి నిత్యం దర్యాప్తుచేస్తుంటాడు !
మాఫియా ఆగడాలను అరికట్టడానికి
నేరశోధన విభాగం పనిచేసినట్లు
చీకటిరాజ్యం గుట్టురట్టు చేయడానికి
విలేఖరి సాహసవీరుడు అవుతుంటాడు !
ఉద్యమాలపై ప్రభుత్వాలు
ఉక్కుపాదం మోపుతుంటే
మూలకారణాలను విశ్లేషకుడై ఆవిష్కరిస్తాడు !
ఎండా, వానా, కొండా, కోనా,
అన్నీ తన వృత్తికి వార్తా విశేషాలే !
వరద, బురద, సునామీ, బినామీ
అన్నీ తన కలానికి పరిశోధనాంశాలే !
నేరాలు, ఘోరాలు, వేషాలు, మోసాలు
అన్నీ తన కెమెరానేత్రంలో బంధీలే !
వార్తాసేకరణలో విలేఖరి
ఒక్కోసారి
సాలెగూడులో చిక్కుకున్న శలభమౌతాడు
ఒక్కోసారి
యుద్ధక్షేత్రంలో తెగువచూపిన యోదుడౌతాడు !
రాత్రింబవళ్ళతో
భూభ్రమణం జరుగుతుంటే
దివారాత్రులు వార్తా సేకరణలో
విలేఖర్ల పరిభ్రమణం జరుగుతుంది !
విలేఖర్లు రాకపోతే
ఎంత పెద్దసభైనా వార్తల్లో వెలగదు
విలేఖర్లు లేకపోతె
ఎంత ఎత్తు ప్రపంచమైనా లోకానికి తెలియదు !
ప్రజలకూ ,వాస్తవాలకూ వారధి అతడు
పత్రికలకూ, వార్తలకు
సారధి అతడు !
ఇదిగో,
ఇన్ని విశేషణాలున్న
కార్యాచరణలున్న అతడే
విలేఖరి !
జయహో విలేఖరి
వార్తైక జీవన శ్రమజీవి !
తన జీవితం
కన్నా..సమాజ హితం
కోసం పనిచేస్తూ..తానూ
కర్పూరంలా కరిగిపోతూ.. సమాజానికి
వెలుగులునిస్తూ..నిస్వార్థ సేవ చెస్తున్న సహచర జర్నలిస్ట్ లందరికీ జర్నలిస్ట్ దినోత్సవ శుభాకాంక్షలు,



దారా కుమారస్వామి అక్షర విజేత నర్సంపేట ఆర్ సి

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు - కలెక్టర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి** : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించే ఆది దేవుడైన గణేష్ చతుర్థి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగ ప్రతి ఇంటా సుఖ సంతోషాలు నింపాలని, గణనాథుడి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆశాభావం వెలిబుచ్చారు. పర్యావరణానికి హాని కలుగని విధంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని భక్తి శ్రద్ధలతో పూజించాలని సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు.

# జూపల్లి బీసీ కమ్యూనిటీ భవనానికి 5 లక్షలు మంజూరు

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో

### ఎస్ డి ఎఫ్ నిధుల నుండి ప్రొసీడింగ్

**అక్షరవిజేత,చారకొండ:** జూపల్లి బీసీ కమ్యూనిటీ భవనానికి ఎస్ డి ఎఫ్ నిధుల నుండి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి 5 లక్షలు మంజూరు చేయడం జరిగింది.జూపల్లి లో బీసీ కమ్యూనిటీ భవనం లేక శుభకార్యాలు చేయడానికి ప్రజలు ఇబ్బంది పడుతూ పడుతున్నారు.జూపల్లి గ్రామానికి చెందిన సత్య హరిచంద్ర ఫౌండేషన్ చైర్మన్ రాములు యాదవ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పందించి వెంటనే కలెక్టర్



బాణావతి సంతోష్ కు చరవాణిలో ఫోన్ చేసి ఎస్డిఎఫ్ నిధుల నుండి 5 లక్షల ప్రొసిడింగ్ జూపల్లి బీసీ కమ్యూనిటీ భవనానికి మంజూరు చేయించారు.బీసీ కమిటీ భవనానికి ప్రొసీడింగ్ ఇచ్చినందుకు జూపల్లి రాములు యాదవ్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేదల నివాసాలకు ఇంటి నెంబర్లు, మంచినీటి నల్లాలు, డ్రైనేజీ కాల్వలు ఏర్పాటు చేయకపోవడం అన్యాయం

### పేదల కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి

### మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నాలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**అక్షర విజేత నర్సంపేట** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని ముంపుకు గురైతున్న కాలనీలను పేదల నివాసం ఉంటున్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి మౌలిక సదుపాయాలు కల్పించాలని మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి నిగ్గు తేల్చాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈరోజు ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో వందలాది మంది పేదలు తమ కాలనీల సమస్యలు పరిష్కరించాలని ప్రదర్శనగా నర్సంపేట మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకొని నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు.

ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జనాభా పరంగా పెరుగుతున్న నర్సంపేట పట్టణం అభివృద్ధి పరంగా చాలా వెనుకబడిందని కోట్లాది రూపాయల పన్నులు ప్రభుత్వ బడ్జెట్ వస్తున్న ఆచరణలో పట్టణ ప్రజలకు సరైన మౌలిక సదుపాయాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పాలకవర్గంలోని కౌన్సిలర్లే అవినీతి జరుగుతున్నదని మీడియాలో పేర్కొనడం ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నాయి అనడానికి నిదర్శనం అన్నారు. పాలకవర్గాలు మారుతున్న ప్రజా సమస్యలు పేదల బ్రతుకులు కాలనీల రూపురేఖలు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది వర్షం పడితే చాలు అనేక కాలనీలు జలమయంగా మారుతున్నాయని అనేక చోట్ల సరైన మురికి కాలువలు లేక నీరు నిలిచి దుర్గంధం గా మారిపోతున్నాయని దాంతో దోమలు ఈగలు క్రిమి కీటకాలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని



అన్నారు. దశాబ్దాలుగా పట్టణంలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న ఇంటి నెంబర్లు మంచినీటి నల్లాలు అంతర్గత రోడ్లు మురికి కాలువలు నిర్మించకపోవడం అన్యాయమన్నారు. పట్టణ ప్రజల అవసరాల కోసమని కేటాయించబడ్డ గ్రీన్ ల్యాండ్స్ సైతం ఎక్కడికక్కడ ఆక్రమణ గురైన పట్టించుకునే పరిస్థితి లేదని ఇప్పటికైనా తక్షణమే గ్రీన్ ల్యాండ్స్ రక్షణకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అట్టి స్థలాల్లో పార్కులుగా ఆట స్థలాలుగా తీర్చిదిద్దాలన్నారు. పట్టణ పేదల కాలనీలను ముంపుకు గురయ్యే ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదే సందర్భంలో పట్టణ అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళిక రూపొందించి ఆచరణలో పెట్టాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన మెమొరాండాన్ని మునిసిపల్ అధికారి నాగరాజు గారికి అందించారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ జిల్లా కమిటీ సభ్యులు జన్ను రమేష్ పట్టణ నాయకులు గజవెల్లి జగపతి గుజ్జుల శివ గనిపాక బాబు గడ్డం స్వరూప కసుబాల సతీష్ బెజ్జంకి అచల బండారి లావణ్య నర్సయ్య రాజు పాషా ఖాజా దేవమ్మ ప్రమీల తదితరులతో పాటు పేదలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ కార్యవర్గం ఏర్పాటు

**అక్షర విజేత, నిజామాబాద్** : నిజామాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ కార్యవర్గమును ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు చిన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులుగా ఐలాపూర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నయ్య, ఉపాధ్యక్షులుగా నిజామాబాద్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజు, ప్రధాన కార్యదర్శిగా డిచ్ పల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర విట్టల్, సంయుక్త కార్యదర్శిగా మోర్తాడ్ జూనియర్ కళాశాల ప్రిన్సపాల్ బి.గంగాధర్, కోశాధికారిగా నిజామాబాద్ బాలుర(ఖిల్లా) కళాశాల ప్రిన్సిపల్ ఎం.ఏ.కాలిక్, మహిళా ప్రతినిధిగా ఆర్మూర్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నుస్రత్ జహాన్, కార్యవర్గ సభ్యులుగా బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిఖత్ కౌసర్, మాక్లూరు కళాశాల ప్రిన్సిపాల్




గంగారాంలు ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికల అధికారిగా భీంగల్ కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి వ్యవహరించనున్నారు.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి** : జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీ లో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును కొనసాగిస్తుండడాన్ని గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.





తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి...

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య**



**అక్షర విజేత గజ్వేల్ :** వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దాచారం కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జగదేవపూర్ మండల కేంద్రంలోని గొల్లపల్లి చివరు రోడ్డు పక్కన ఉన్న పత్తి పంట కేశిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఫంక్షనల్ ముద్దు వరదల వల్ల నీట మునిగిన వరి పంటలను, అలాగే పత్తిచేను, అల్లి రాజ్ పేట కాల్వ వద్ద నీట మునిగిన వరి పంటలను, మునిగడప గ్రామంలో నీట మునిగిన వరి, పత్తి పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి పంటలు దెబ్బతిని వాడు ముఖం పట్టి ఆకులు నేలవైపు ఆలుతుండాయని రైతులు కౌలు కు తీసుకునిలక్షల్లో పెట్టుబడులు పెట్టి కాయలు కాసే సమయంలో పంటల వాడిపోవడం ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. పత్తి పంటలు పూర్తిగా ఎవరు దెబ్బతిన్నాయని సూచించారు.పత్తి పంట పూత రాలి ఎర్ర బరుతుంది దీంతో మొక్క కుళ్ళిపోతోందని రైతులు వాపోతున్నారని తెలిపారు.అతివృష్టి వచ్చినా, అనావృష్టి వచ్చినా నష్టపోయేది రైతన్నలేనని వాపోయారు. పంట నష్టపరిహారాన్ని రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు అందించాలని కోరారు. వరి రైతుకు ఎకరానికి రూ.30 వేలు, పత్తి రైతుకు ఎకరానికి రూ.20 వేలు నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ ఎస్ పార్టీ నాయకులు రైతులు మండల బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి భాగం అధ్యక్షులు బాలకృష్ణ, పలుగు గడ్డ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు. రాములు, ఇస్మాయిల్.రాజుతదితరులు అన్నారు.

# శాంతియుత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకోవాలి....

**సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్** అక్షర విజేత గజ్వేల్ :గ్రామాల్లో గణేశుని విగ్రహాలు ప్రతిష్టించే వారు తప్పనిసరిగా మండల పోలీస్ వారి అనుమతి తీసుకోవాలని, పండుగ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని జగదేవపూర్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల ప్రజలందరికీ అడ్వాన్సుగా వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయవద్దని, గణేష్ మండపాలు వాహనాలు వెళ్లే దారిలో అడ్డుగా పెట్టవద్దని అన్నారు.డీజే లకు ఎలాంటి లకు అనుమతి లేదని కేవలం మైక్ పర్మిషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు.రాత్రి 10 గంట తర్వాత మైక్లు ఆపివేయాలని కోరారు. కమిటీ ఆర్గనైజర్స్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించి కమిటీ మెంబర్స్ వివరాలు ఇచ్చి పర్మిషన్ తీసుకోవలెనని అన్నారు. ప్రైవేటు స్థలంలో మండపాలు



పెట్టేవారు స్థల యజమాని పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. మండపం వద్ద ఎలాంటి గొడవలు జరగకుండా కమిటీ సభ్యులు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.మండపం వద్ద ఎలాంటి గొడవలు జరిగిన ఆర్గనైజర్స్ కమిటీ మెంబర్లే పూర్తి బాధ్యులని హెచ్చరిక చేశారు. కరెంటు, ఫైర్ కు సంబంధించిన సేఫ్టీ విధానాలు పాటించవలెనని సూ చించారు.ఎలాంటి ప్రమాదకర సంఘటనలు లేదా గొడవలు జరిగిన వెంటనే పోలీసు వారికి తెలి యజేయగలరని విజ్ఞప్తి చేశారు.

# సివిల్ సప్లైలో అవకతవకలపై బీఆర్ఎస్ న్యాయపోరాటం

**హైకోర్ట్ లో పిల్ దాఖలు చేసిన**

**బి ఆర్ ఎస్ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**అక్షర విజేత నర్సంపేట** పక్కా ఆదారాలతో పిల్ దాఖలు..విచారణ చేపట్టిన హైకోర్ట్ చీఫ్ జస్టిస్ దర్మాసనంనాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ అదికారులకు ఆదేశించిన హైకోర్టుబీఆర్ఎస్ ఆరోపణలు చేస్తున్నా బిడ్డర్ల కాలపరిమితి పొడిగించడం ప్రభుత్వమే అక్రమాలకు లైసెన్స్ ఇచ్చినట్టన్న బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డికదులుతున్న డొంక.1100 కోట్ల ప్రభుత్వ సొమ్ము అక్రమార్కుల పాలకాంగ్రేస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ సివిల్ సప్లై కార్పోరేషన్ లో బారీ స్కామ్..టెండర్ విలువ కంటే అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని,తద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఖజనా ఖాళీ అవుతుందని హైకోర్ట్ లో పిల్ (ప్రజాప్రయోజన వాజ్యం) దాఖలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి..పిల్ నంబర్ 34/24..తెలంగాణా హైకోర్ట్ చీఫ్ జస్టిస్ గారి ముందు ఈ రోజు పిల్ విచారణకు వచ్చింది..పిల్ సందర్భంగా వాదనలు విన్న దర్మాసనం అందులో భాద్యులుగా చేర్చిన అందరికి నోటీసులు జారీ చేయండని ఆదేశాలిచ్చింది..నాలుగు వారాల సమయంలో కౌంటర్ దాఖలు చేయాలని దర్మాసనం తెలిపింది– క్వింటాల్ కు 2007 రూపాయలకు టెండర్ వేసి,రాష్ట్రప్రభుత్వానికి 2007 రూపాయలే డబ్బులు చెల్లిస్తూ దాన్యం వేసిన బిడ్డర్స్ నాలుగు ఏజెన్సీలు మిల్లర్ల దగ్గర ఉన్న దాన్యం ఎత్తకుండా,బ్యాంకు ఎకౌంట్ లద్వారా 2230 రూపాయలు వసూలు చేస్తున్నారు

అందుకు సంబందించిన పూర్తి ఆదారాలు ఫిల్ లో దాఖలు చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి.. – క్వింటాల్ కు 223,ఒక టన్నుకు 2230



రూపాయలు అందనంగా వసూల్ చేస్తున్న ఎజెన్సీలు.38 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం టెండర్ పద్దతిలో ప్రభుత్వం ఈ నాలుగు ఏజెన్సీలకు కట్టబెట్టింది.ప్రభుత్వం,ఏజెన్సీ మద్య జరిగిన టెండర్ అగ్రిమెంట్ పొందుపరిచిన టర్మ్స్ %ల% కండిషన్స్ లో కూడా 874 కోట్ల వాయిలషన్స్ జరిగాయి..–

అందులో ముఖ్యంగా దాన్యం ఎత్తకుండానే మిల్లర్ల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారు

బిడ్డర్ ప్రభుత్వానికి డబ్బులు చెల్లించకుండా పూర్తి చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నట్టు బీఆర్ఎస్ పార్టీ రాతపూర్వకంగా పిర్యాదు చేసింది..అయినప్పటికి ప్రభుత్వం, అదికారులు వారికున్న 90 రోజుల వాలిడిటి పిరియడ్ లోపే పిర్యాదు చేసినప్పటికి అదికారులు,ప్రభుత్వం పట్టించుకోలేదు..ప్రెవేటుగా వసూలు చేసిన సొమ్ము ప్రభుత్వానికే రావాలి,సివిల్ సప్లై కార్పోరేషన్ కు చెందాలని,కార్పోరేషన్ నిలబడాలని ,భవిష్యత్ లో రైతులకు మద్దతు దరను చెల్లించే శక్తి కార్పోరేషన్ కోల్పోకూడదని అలా జరగాలంటే ఇలాంటి నష్టాలను,ఆక్రమనలను అరికట్టాలని,వసూలైన డబ్బులను కార్పోరేషన్ కు వచ్చే విదంగా ఆదేశాలివ్వాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ ను ఆశ్రయించిన బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి వేసిన ఫిల్ పై వాదనలు విన్న దర్మాసనం,నాలుగు వారాల్లో సమాదానం చెప్పాలని,కౌంటర్ దాఖలు చేయాలని సంబందిత అదికారులకు కోర్టు ఆదేశించింది,

# మృత్తుని కుటుంబానికి ఆర్థిక సాయం

**బిజెపి సీనియర్ నాయకులు మాదాడి జశ్వంత్ రెడ్డి**

**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ పట్టణ కేంద్రానికి చెందిన యువకుడు గడ్డమీది రోశయ్య లింగమ్మ రెండవ కుమారుడు సుమారు 22 సంవత్సరాలు ఆనారోగ్య కారణాలవల్ల బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారికి అండగా ఉంటామని భరోసా కల్పించి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు వారి



కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండారు మహేష్, పెండ్యాల శ్రీనివాస్ దేవేందర్,ఐల మహేందర్,లింగంపల్లి హరికుమార్, గడ్డమీద ప్రశాంత్,ఆనంద సాయి గౌడ్,రంగంపేట లక్ష్మణ్, పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ స్కూటీ షోరూం ను ప్రారంభించిన ఎంపీ సురేష్ శెట్కార్.



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్.

నారాయణఖేడ్ మున్సిపాలిటీలో గంగాపురం గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్ రెడ్డి నూతనంగా ఏర్పాటుచేసిన ( ఏడిఎంఎస్ ) ఎలక్ట్రికల్ స్కూటీ షోరూమ్ ను జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ , యువ నేత సాగర్ శెట్కార్ ప్రారంభించి, వారికి అభినందనలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవ రాఘవాచారి,తహర్ అలీ, నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నారాయణఖేడ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, మన ఊరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పాటిల్, మాజీ జడ్పీటీసీ చంద్రనాయక్, వెంకటరమణారెడ్డి, దత్తు గౌడ్, రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ బోరంచ నారాయణ, మాజీ ఎంపీటీసీ మారుతి నాయక్, బక్షిరామ్, మాజీ సర్పంచ్ మధు, గౌస్ చిస్థి, విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో ఆరోగ్య క్యాంపు నిర్వహణ



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో తూర్పుపల్లి పీహెచ్సీ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ ఎన్. శ్వేత తెలిపారు. అనంతరం వైద్య సిబ్బంది ఆహార నాణ్యతను పరీక్షించినట్లు చెప్పారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సీ డాక్టర్ ఆర్. విజయ, సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం....



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కోదండ రామాలయంలో నిర్వహించారు. నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు వైద్యుల కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు, పిఎస్టిలు ప్రమాణ స్వీకారం చేశారు. బ్రాహ్మణ సంఘ భవనానికి లక్ష రూపాయలు మంజూరు అయ్యాయని, దేవరకొండ ఎమ్మెల్యే సహకరించి నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. కిషోర్ శర్మ, గాదె గిరిధర్ రావు, సాయి,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ..

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**రసాయనాలతో కూడిన



వినాయకులను ప్రతిష్టించడం ద్వారా జీవకారుణ్యంతో పాటు మానవాళి మనుగడకు ఆటంకంగా మారుతుందని, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద 200 మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, బిక్షమయ్య, జగిని శ్రీనివాస్ లక్ష్మణ్, బుచ్చయ్య, నారాయణ రెడ్డి, గోవర్ధన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహాలు పెట్టేవారు పోలీసులకు సహకరించాలి

### గణేష్ మండపాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి

**అక్షరవిజేత,చారకొండ:** మండల ప్రజలకు చారకొండ పోలీస్ విన్నపం. గ్రామాలలో గణేష్ మండపాలు




ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.గణేష్ మండపాలు ఏర్పాటు చేయుటకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,అనుమతి లేని గణేష్ మండపాలపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ అన్నారు.తప్పనిసరిగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సమాచారం కొరకు చారకొండ పోలీస్ లను సంప్రదించాలనిఅన్నారు.గణేష్ మండపాల వద్ద, నిమ్మజనం సమయాన అల్లర్లు జరుగుతే గణేష్ ఉత్సవాల కమిటీ బాధ్యత వహిస్తుందని, అందుకుగాను అల్లర్లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని పోలీసులకు సహకరించాలని మండల ప్రజలకు తెలియజేశారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన యం.సురేష్



**అక్షరవిజేత,జహీరాబాద్ ఝరాసంగం ప్రతినిధి**
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులకు గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఝరాసంగం మండలం క్రిష్ణాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల నుండి యం.సురేష్ ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును పొందారు. తన సేవలను గుర్తించి ఎంపిక చేసినందుకు మండల విద్యాధికారి,జిల్లా అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ, విద్యార్థుల అభివృద్ధికై మరింత కృషి చేసేలా బాధ్యత పెరిగిందని సురేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, టిఎస్ఐఐసి చైర్మన్ నిర్మలజయప్రకాష్ రెడ్డి, డి.ఆర్.ఓ. తదితరులు పాల్గొన్నారు

# పోషణ మాసం 2024 ప్రారంభం



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి** : జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ అంకిత్ (లోకల్ బాడీస్), జిల్లా సంక్షేమాధికారిణి ఎస్.కే రసూల్ బీ, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ రాజశ్రీ, జిల్లా రూరల్ డెవలప్మెంట్ అధికారి సాయగౌడ్, జిల్లా పంచాయత్ ఆఫీసర్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి పాల్గొని 7వ రాష్ట్రీయ పోషణ మాసం (పోషణ మాహ్) 2024 కార్యక్రమాలను ప్రారంభిస్తూ, ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలు సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు కొనసాగుతాయని అందరూ సహకరించాలని, అలాగే అతి తీవ్ర లోప పోషణ పిల్లలను సామ్ పిల్లలను ఐసిడియస్, మెడికల్ ఆఫీసర్ సమన్వయముతో ఫాలో అప్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, పోషణ మాసం అనేది దేశవ్యాప్తంగా పోషకాహారంపై అవగాహన కల్పించడం, పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు బాల్య స్థితిలో ఉన్న యువతుల పోషక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి చేపడుతున్న ఒక గొప్ప కార్యక్రమం అని అన్నారు. ఈ ఏడాది పోషణ మాసం ప్రత్యేకంగా వృద్ధి మానిటరింగ్, రక్తహీనత నివారణ, అనుబంధ ఆహారం, పోషణ మాసం, సాంకేతికత ఉపయోగం వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. కార్యక్రమాల నిర్వహణ కోసం జిల్లా, ప్రాజెక్ట్, అంగన్వాడీ కేంద్ర స్థాయిల్లో వివిధ కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఇందులో అనేక శాఖలు కలిసి పని చేస్తూ, అవగాహన కార్యక్రమాలు, రక్తహీనత పరీక్షలు, క్రమపద్ధతిలో ఆహారం పంపిణీ, ఇతర ఆరోగ్యకరమైన చర్యలను అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో భీంగల్ ఇంచార్జ సిడిపివోఐ స్వర్ణలత, ఆర్మూర్ ఇంచార్జ్ సిడిపివో ఆర్.జ్యోతి, డిచ్ పల్లి ప్రాజెక్ట్ సిడిపివో స్వర్ణలత, బోధన్ ఇంచార్జ సిడిపివో రాధికా, నిజామాబాద్ అర్బన్ ఇంచార్జ్ సిడిపివో జి.నందిని, ఐసిడిఎస్, హెల్త్ సూపర్ వైజర్లు, పోషన్ అభియాన్ సిబ్బంధి పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో మట్టి గణపతుల పంపిణీ

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్) లో శుక్రవారం సాయంత్రం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ద్వారా కొనసాగుతున్న హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తుండడం గొప్ప విషయమని ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలోనూ ప్రభుత్వపరంగా మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆర్డిఓ కార్యాలయంలో వినాయక ఉత్సవ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం

### అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వహించాలి

### వినాయక నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనాలు శాంతియుతంగా జరుపుకోవాలి

### ఆర్డిఓ బన్సీలాల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్:**గజ్వేల్ లో ఆర్డిఓ కార్యాలయంలో శుక్రవారం వినాయక ఉత్సవ కోఆర్డినేషన్ కమిటీ, ఆర్డిఓ బన్సీలాల్, గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి, గజ్వేల్ సిఐ సైదా, ఎమ్మార్వో శ్రావణ్ కుమార్,ఏఈ, డిపార్ట్మెంట్ అధికారులు వినాయక నిమజ్జనానికి కావలసిన ఏర్పాట్ల గురించి సమీక్ష నిర్వహించారు. మరియు నిమజ్జనం జరిగే నిమజ్జన ప్రాంతంలో బారికేటింగ్, లైటింగ్, డ్రింకింగ్ వాటర్, పబ్లిక్ అడ్రెస్సింగ్, వినాయకుడు వెళ్లే రూట్ మ్యాప్ తదితర అంశాల గురించి చర్చించుకున్నారు.వినాయక నిమజ్జనం జరిగే ప్రదేశాలు.పాండవుల చెరువు, ఊర చెరువు ప్రజ్ఞాపూర్ ,బడి చెరువు ముట్రాజ్ పల్లి,సందర్శించారు. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ వినాయకులు వెళ్లే రూటు చాలా క్లియర్ గా ఉండే విధంగా చూడాలని అధికారులకు. మరియు నిమజ్జనం జరిగే ప్రదేశంలో అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి శాంతియుత ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. వినాయక మండపాల వద్ద వివిధ డిపార్ట్మెంట్ అధికారుల ఫోన్ నెంబర్లు ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకునే సంబంధిత వినాయక ఆర్గనైజర్లకు సూచించాలని తెలిపారు. పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున వినాయక నిమజ్జనం రోజులలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏసీపీ పురుషోత్తం రెడ్డి తెలిపారు. వినాయక మండపాల ఆర్గనైజర్లు కార్యవర్గ సభ్యులు వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సిబ్బంది సూచనలు సలహాలు పాటిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని తెలిపారు.

## అంజన్న హుండీ ఆదాయం 81 లక్షలు

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామికి భక్తులు భక్తితో చెల్లించిన కానుకలను అధికారుల సమక్షంలో 6 వ తేదీ శుక్రవారం రోజున శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ సభ్యులు 12 హుండీలు 56 రోజులవి విప్పి లెక్కించగా 81,07,641 రూ నగదు,14 గ్రాముల మిశ్రమ బంగారం,4 కిలో 900 గ్రాముల మిశ్రమ వెండి,61 విదేశీ కరెన్సీ నోట్లను వచ్చినట్లుగా ఆలయ అధికారులు తెలిపారు. హుండీ లెక్కింపు లో పర్యవేక్షకురాలు సహాయక కమిషనర్ సుప్రియ (కరీంనగర్),ఈవో రామకృష్ణారావు,ఏఈఓ అంజయ్య, పర్యవేక్షకులు సునీల్,చంద్రశేఖర్,హరి హరనాథ్, చంద్రశేఖర్,ఎఎస్సై శ్రీనివాస్,హొంగార్డ్స్,ఆలయ సిబ్బంది,శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ సభ్యులు మరియు బ్యాంకు సిబ్బంది హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

అక్షర విజేత

# గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి.

గణేశ్ మండపాల వద్ద డి.జె ఏర్పాటుకు అనుమతులు లేవు.

ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి సూచనలు, సలహాలు పాటించాలి.

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్.

**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :** గణేశ్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, అలాగే గణేష్ మండపాల వద్ద ప్రజలకు ఇబ్బంది కలిగించే అధిక శబ్దం కలిగించే లౌడ్ స్పీకర్లు,డి.జె లకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డి.జే నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ గణేశ్ మండపాల వద్ద గాని, ఊరేగింపులకు గాని డి.జేలు ఏర్పాటు చేయకూడదని అన్నారు. గణేష్ విగ్రహాల వద్ద నిర్వాహకులు స్పీకర్లను తక్కువ సౌండ్ తో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని, ఎవరైనా నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదే విధంగా పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలకు మరియు ఇతర ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలిగేలా ఉత్సవాలు నిర్వహించరాదన్నారు. మండప నిర్వాహకులు విగ్రహ నిర్వహణకు అవసరమైన అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలని ఆయన అందులో సూచించారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయుటకు నిర్వాహకులు %ప్త్రజూం://జూశీశ్రీఱఎవజూశీఱ్ఘశ్రీ.ంజూశీశ్రీఱఎవ.స్త్రశీఙ.ఱఅ/ ఱఅసవఞ.ప్త్రఎ% నందు వివరాలు పొందుపరిచి అప్లికేషన్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని సూచించారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి సూచనలు, సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు.

గణేష్ ఉత్సవ నిర్వాహకులు పాటించవలసిన నిబంధనలు :



మండపం ఏర్పాటు చేయు స్థల యాజమానుల అనుమతులు తీసుకోవాలి. గణేష్ మండపానికి విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరు ఉపయోగించాలి. గణేష్ ఉత్సవాల నిర్వాహకులు వారి ఉత్సవ కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి. గణేష్ మండపాలను ప్రజలకు మరియు ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపంలో 24 గంటలు ఇద్దరు వాలంటీర్లు ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. సందర్శనకు వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని, మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.

గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం సూచనలు చేస్తారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదు. ఎవ్వరికైనా ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలి.

# రుణమాఫీ కోసం తిప్పలు

**అక్షరవిజేత,బషీరాబాద్ :** రుణమాఫీ కోసం రైతులు బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. రుణమాఫీకి సంబంధించి ఆర్‌వోఆర్ ,1బీ పత్రాలు, పాస్‌బుక్, ఆధార్, బ్యాంకు ఖాతాబుక్ జిరాక్స్‌లు ఇచ్చి వెళ్తున్నారు.మళ్లీ వారానికి ఖాతాలో నగదు జమయ్యిందా లేదా అని చెక్ చేసుకోవడానికి నాలుగైదు సార్లు బ్యాంకుకు రావాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులైనా అకౌంట్ల డబ్బులు పడకపోవడంతో ఇక బ్యాంకుకు రోజూ వచ్చి వెళ్లడం ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతుల దగ్గర 2000, 3000 తీసుకొని, వెంటనే అకౌంట్లో జమ చేస్తున్నారు. ఉదయం నుంచి వచ్చిన రైతులను బ్యాంకు అధికారులు పట్టించుకోవడం లేదు కిటికీలు తలుపులు మూసుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే రోడ్డుకు ఇరువైపులా నిలిపిన వాహనాలతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని అధికారులు స్పందించి రైతులకు త్వరగా రుణమాఫీ చేయాలని స్థానికులు, వాహనదారులు సైతం కోరుతున్నారు.




# తాగుడుకు బానిసై భర్త మృతి చెందడంతో పోలీసులను ఆశ్రయించిన భార్య

**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం నాగపురి గ్రామానికి చెందిన బుచ్చెల్లి మంజుల భర్త బుచ్చెల్లి కుమార్ వీరికి ముగ్గురు కుమార్తెలు కాగా ఇద్దరు కుమార్తెలు హైదరాబాదులో హాస్టల్లో ఉండి చదువుకుంటున్నారు, మిగతా చిన్నమ్మాయి అమృత వీరితో కలిసి ఉంటున్నారు. మంజుల భర్త కుమార్ రోజూ తాగు వచ్చి వారిని కొట్టి డబ్బులు తీసుకొని తాగుతుంటాడు. గురువారం రోజున అర్ధరాత్రి తాగి వచ్చి ఆమెను కొట్టి వాళ్ళ కూతుర్ని కూడా కొట్టి ఇంట్లో నుంచి బయట గెంటేగా తలుపులు వేసుకొని తీయకుండా తలుపులు ఎంత కొట్టినా కూడా తీయకుండా లోపలే ఉండిపోయాడు ఇంటి పక్కన స్వామిని పిలిచి ఇద్దరు కలిసి డోర్ కొట్టిన తీయలేదు, స్వామి సహాయంతో తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా ఫ్యాన్ కు ఉరేసుకొని ఉన్నాడు కావున నా భర్త మద్యానికి బానిసై డబ్బులు లేక నాతో గొడవ పడి మనస్థాపానికి గురి అయ్యి చెనికావేశంతో ఉరి వేసుకొని చనిపోయినాడు కావున తగు చర్య గురించి కొమురవెల్లి పోలీస్ స్టేషన్లో శుక్రవారం రోజు బుచ్చెల్లి మంజుల ఫిర్యాదు చేసినారు. దీనికి కొమురవెల్లి ఎస్ఐ రాజు గౌడ్ సానుకూలంగా స్పందించి చర్య తీసుకుంటారని తెలియజేశారు.

# పిసిసి అధ్యక్షులుగా నియమింపబడిన మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు

–డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** రాష్ట్ర పిసిసి అధ్యక్షులుగా నియమింపబడిన మహేష్ కుమార్ గౌడ్ కు తన శుభాకాంక్షలు తెలుపుతున్నానని డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్.ఎస్.యుఐ నాయకులుగా ప్రారంభించి, జిల్లా ఎన్.ఎస్.యుఐ అధ్యక్షులుగా ఎంతో కష్టపడి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన మహేష్ కుమార్ గౌడ్ రెండు సార్లు డిచ్ పల్లి, నిజామాబాద్ అర్బన్ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరిగిందని అన్నారు. నిరంతరం పార్టీ కోసం పని చేస్తూ ఎల్లప్పుడూ కార్యకర్తలు అందుబాటులో ఉండే మా జిల్లా నాయకులు మహేష్ కుమార్ గౌడ్ కు పీసీసీ అధ్యక్షుడు పదవి రావడం సంతోషంగా వుందని, కష్టపడే వారికి



గుర్తింపు వుంటుంది అనే దానికి ఇది నిదర్శనమని అన్నారు. ముఖ్యంగా మహేష్ కుమార్ గౌడ్ యొక్క శ్రమను గుర్తించి ఆయన చేసిన సేవలు దృష్టిలో ఉంచుకుని ఆయనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గారికి ధన్యవాదాలు తెలిపారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో మందు సీసాలతో అడ్డంగా దొరికిపోయారు

**అక్షర విజేత రాజేంద్రనగర్** శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో రూ. 12లక్షల విలువైన మద్యాన్ని పట్టుకున్నారు. ఇటీవల



12 మంది గోవాకు వెళ్లారు. అక్కడ ఫుల్ గా తగి ఎంజాయ్ చేసి తిరిగి వచ్చేటప్పుడు హైదరాబాద్ కు పెద్ద ఎత్తున నాన్ డ్యూటీ మద్యాన్ని అక్రమంగా తీసుకొచ్చారు. దీంతో వారిపై అనుమానం వచ్చిన కస్టమ్స్ అధికారులు వారి లగేజీని చెక్ చేయగా 415 మద్యం బాటిళ్లు లభ్యమయ్యాయి. వీటి విలువ సుమారుగా రూ. 12 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 415 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు .. 12 మంది నిందితులపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలాసన్ రెడ్డి, డిసి రంగారెడ్డి దశరథ్, ఏసి ఆర్ కిషన్, ఏఈఎ ఎస్ జీవన్ కిరణ్ ఎన్ఫోర్స్మెంట్ టీములు రెండు, శంషాబాద్ డిటిఎఫ్ ఎక్సైజ్ పోలీస్ టీమ్ కలిసి టీమ్స్ కలిసి ఈ రాకెట్ గుట్టును రట్టు చేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన హెచ్ఎం సోఫియా

**అక్షరవిజేత,జహీరాబాద్ న్యాల్కల్ ప్రతినిధి**న్యాల్కల్ మండల్





రేజింతల్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను విద్యా బోధనలు పెంచేందుకు విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పాఠశాల సేవల గురించి ఆట పోటీల కార్యక్రమం నిర్వహించి నేర్చుకొనే విధాలపై అవగాహన, విషయంపై జ్ఞానంబీ నైపుణ్యంగా విషయాన్ని బోధించటం, బోధనాంశాలు రూపొందించడం, నేర్చుకొన్నవారి నైపుణ్యాలువిద్యార్థులు జ్ఞానం సామర్థ్యం లేదా సత్ప్రవర్తన సంపాదించడానికి సహాయపడే వ్యక్తి రేజింతల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సఫియా సుల్తానాకు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు ఉత్తమ అవార్డు కలెక్టర్ ఎంపీ చేతుల మీదుగా అందుకున్నారని తోటి మిత్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు బంధుమిత్రులు అభినందించారు

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీ..

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**రసాయనాలతో కూడిన వినాయకులను ప్రతిష్టించడం ద్వారా జీవకారుణ్యంతో పాటు మానవాళి మనుగడకు ఆటంకంగా మారుతుందని, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద 200 మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, బిక్షమయ్య, జగని శ్రీనివాస్ లక్ష్మణ్, బుచ్చయ్య, నారాయణ రెడ్డి, గోవర్ధన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

# మట్టి గణపతుల పంపిణీ

**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి మేడ్చల్



ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో పర్యావరణ ఇంజనీర్ బి రాజేందర్ మరియు సహాయక శాస్త్రవేత్త బి లింగయ్య ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ సర్కిల్లో పలుచోట్ల మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మేడ్చల్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ షాపూర్ నగర్ రైతు బజార్, జీడిమెట్ల డిపో తదితర ప్రాంతాలలో మట్టి గణపతి లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా పిసిబి సౌజన్యంతో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సూరారం కాలనీ విజయ దుర్గ దేవాలయం, వాసుదేవాశ్రమం, దయానందనగర్ నిఖిల తంత్ర మైత్రేయ ఆశ్రమాల వద్ద మట్టి విగ్రహాలను ఉచితంగా భక్తులకు పంపిణీ చేశారు. ఈ పంపిణీలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యస్వామి, శ్రీధరాచార్యులు, జనమంచి శశికుమార్, హరి రాఘవేంద్ర, మిర్యాలమూర్తి ప్రభృతులు పాల్గొన్నారు.

# అప్పు తెచ్చి సాగు చేశా...

ధాచారం బాల్ నర్సయ్య



**అక్షర విజేత గజ్వేల్ :**పంట నష్ట పోయినా రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు డిమాండ్ చేశారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ నా పేరు దాచారం బాల్ నర్సయ్య మాది జగదేవపూర్ గ్రామం నివాసిని నేను ఆరు ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నా. ఇప్పటి వరకు 1 లక్ష 50 వేయిల వరకు పెట్టుబడి పెట్టి పత్తి పంట సాగు చేశా. ఇటీవల కురిసిన భారీ వర్షంతో పత్తి పంట ఆరు ఎకరాలు పూర్తిగా నీటి మునిగింది. 3 లక్షల వరకు నష్టం వాటిల్లింది. అప్పు తెచ్చి పంట చేసుకుంటే పత్తి వాడుముఖం పట్టింది. ఈ సారి పంట మంచిగా వచ్చింది అని సంతోష పడే సమయానికి వాన దేవుడు నిండా ముంచేశాడు. మా బాధ ఎవరికి రావద్దు.ఇలా జరగడం చాలా బాధగా ఉన్నది. భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# పత్తి పంటకు తీరని నష్టం

**అక్షరవిజేత,బషీరాబాద్ :** మండల వ్యాప్తంగా చాలా గ్రామాల్లో ఎక్కువ మంది రైతులు పత్తి పంట సాగు చేశారు. అయితే పత్తి కాయ పగిలే సమయంలో వర్షాలు ఎడతెరిపి లేకుండా కురవడంతో పంట పొలాల్లో నీరు నిలిచి చెట్లు కుళ్లిపోయి, కాయలు ఊడి పోయాయి. మండలంలోని జీవన్గి గ్రామానికి చెందిన రైతు సుక్కమ్మ రెండున్నర ఎకరాలలలో పత్తి పంట సాగు చేస్తున్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాల్లో నీరు నిలిచి చెట్లు కుళ్లిపోయి, కాయలు ఊడి పోయాయి.ఎకరాకు రూ. 20వేల నుంచి రూ.30 వేల వరకూ ఖర్చు చేయగా పంట చేతికందే సమయంలో వర్షాలు ముంచెత్తాయని ప్రభుత్వం ఆదుకోవాలని సుక్కమ్మ కోరారు.



# చిగురుమామిడి లో శుక్రవారం సభ సమావేశం

**అక్షర విజేత: చిగురుమామిడి:**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రం లోని నాల్గోవ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిడివో ఖాజా మొయినుద్దీన్ హజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య మహిళ కార్యక్రమం గురించి వివరించారు ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రతిరోజు హాజరై మంచి ఆహ్లాదకరమైన వాతావరణం లో తల్లులు బోజనాలు చేసి ఒకరికొకరు మాట్లాడుకోవటం వలన పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.అదే విధంగా పి.హెచ్.సి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ చిరురుమామిడి గ్రామంలో లోని పి.హెచ్.సి లో ప్రతి గురువారం ఆరోగ్య మహిళ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ఇందులో 52 రకాల టెస్టులు చేస్తారని తప్పకుండా మహిళలందరు వచ్చి టెస్టులు చేపించుకోవాలని




అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంకా హెల్త్ సూపర్ వైజర్ కనుకయ్య,పంచాయతీ కార్యదర్శి రమేష్ ఏ.ఎన్.యం స్వరూప రాణి,అంగన్వాడి టీచర్లు ధనలక్ష్మి,అనురాధ, సంపూర్ణ,ఇందిర,ఆశా కార్యకర్తలు సరోజున,పద్మ, లక్ష్మి,మహిళలు పాల్గొన్నారు

# తుంగతుర్తి రైతు సహకార సంఘాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచాలి

**డిసిసిబి డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్గుడిపాటి సైదులు**

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి:**ఉమ్మడి జిల్లాలోనే తుంగతుర్తి సొసైటీని అన్ని రంగాల్లో ముందుంచేందుకు పాలకవర్గం కృషి చేస్తుందని డీసీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు సొసైటీ సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీలో సొసైటీలో 830 మంది రైతులకు గాను రూ.5కోట్ల 8 లక్షలు మంజూరైనట్లు ఇందులో 460 మంది రైతులకు గాను రూ.3కోట్లకు పైగా రుణమాఫీ పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన రైతులందరికీ ఐదు రోజుల్లో రుణమాఫీ పంపిణీ చేసేందుకు సిబ్బంది పనిచేస్తోందన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, డీఏపీ సకాలంలో అందిస్తున్నామన్నారు. పాలకవర్గ సభ్యులు రైతులందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో



సొసైటీ వైస్ చైర్మన్ మోడెం శ్రీలత ఉపేందర్, సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎలగందుల రామచంద్రు, భిక్షం రెడ్డి, మజీద్, పులుగుజ్జ యాకయ్య, చాంప్లా, ఈదప్ప, రామనర్సమ్మ, పూలమ్మ, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్ట్ లదే కీలక పాత్ర

**వాసవి క్లబ్ వైస్ గవర్నర్ విజయలక్ష్మి**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :**నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి పేర్కొన్నారు. వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తా జయంతి వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్ ఆవరణలో నిర్వహించిన జర్నలిస్టు డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక పాత్రికేయులను శాలువాలతో మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య పరచడంలో బాధ్యతాయుతంగా స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు. వాసవీ, వనితా క్లబ్బులు చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల సహకారం మరువలేమన్నారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ చైర్మన్ లు కొత్తా లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, వాసవీ, వనితా క్లబ్ అధ్యక్షులు గెల్లి లక్ష్మీనరసింహారావు, గెల్లి లక్ష్మీ ప్రసన్న,ప్రధాన కార్యదర్శులు జూలూరు అశోక్, గరిణె జ్యోతి,కోశాధికారులు తాళ్లూరి శ్రీనివాస్, చెరుకు కవిత,సభ్యులు గోళ్ళ సుధాకర్, చిత్తనూరు సత్యనారాయణ మురారి శెట్టి రమేష్, తడకమళ్ళ పరమేశం,చందా కిషన్, పోతుగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ మండపలకు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సహకారం

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** ధన్ పాల్ లక్ష్మీ బాయ్ అండ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గణేష్ మండపాలకు రెండో రోజు అయిన శుక్రవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆర్థిక సహకారం కార్యక్రమాన్ని కొనసాగించారు. భారీగా మండపం నిర్వాహకులు రావడంతో వారికీ ఇబ్బంది కలుగకుండా పది కౌంటర్లు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా ధన్ పాల్ లక్ష్మీ బాయ్ అండ్ విఠల్ గుప్తా ట్రస్ట్ పేరుమీద



నగర గణేష్ మండపాలకు తన వంతు ఆర్థిక సహకారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని రెండు రోజుల పాటు నిర్వహించడం జరిగిందన్నారు. రెండు రోజుల్లో దాదాపు ఏడు వందల మండపలకు సహకారం అందించడం జరిగిందన్నారు. హిందూ ధర్మ రక్షణ అండ్ మన సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం హిందువుల్లో ఐక్యత పెంపొందించే ప్రతి కార్యక్రమానికి తన సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని తెలిపారు. మట్టి గణపతులను ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడాలని సూచిస్తూ అర్బన్ ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ధనపాల్ లక్ష్మీబాయి విట్టల్ గుప్తా ట్రస్ట్ సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న భవాని



**అక్షరవిజేత,గాంధారి** :ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు పాఠశాల లోని విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీస్తూ వినూత్నమైన రీతిలో పాఠాలు బోదిస్తూ,నృత్యలు చేయిస్తూ,మన సంస్కృతి ఉట్టిపడేలా విద్యార్థులను తయారు చేస్తూమన పండుగలు, సంప్రదాయల పై అవగాహనా పెంచుతూ టీచరమ్మ అంటే ఇలా ఉండాలి అనేలా విద్యార్థుల మనసులు గెలిచి పిల్లలకు సరస్వతి పుత్రికలు గా తీర్చిదిద్ది గురువారం జిల్లా స్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు తీసుకోవడం చాలా గర్వకారణం భవాని అవార్డులు, పురస్కారాలు, అందుకున్నారు.

## అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



**అక్షర విజేత అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట నియోజకవర్గం నుంచి పలు ప్రభుత్వ పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు నిన్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని టీచర్స్ డే సందర్భంగా విద్యా బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులు అందుకున్న వారందరికీ ఈరోజు గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దంపతుల చేతుల మీదుగా ఘన సన్మానం చేసి జ్ఞాపికలనుఅందించారు.వారితో పాటుగా నియోజకవర్గంలోని ఐదు మండలాల విద్యాధికారులను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విధ్యారంగానికి వైద్య రంగానికి ప్రథమ ప్రాముఖ్యతనిస్తానని నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రభుత్వ పాఠశాలలను ఈ ఐదు సంవత్సరాల కాలంలో అన్ని సౌకర్యాలు కల్పించి ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత తనదని దీనికి ఉపాధ్యాయుల సహకారం చాలా అవసరం అని నేను తప్పకుండా అనుకున్న లక్ష్యం నెరవేరాలంటే నియోజకవర్గంలో పనిచేసే ఉపాధ్యాయులంతా అంకితభావంతో పనిచేసే మంచి ఫలితాలు సాధించి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు,

## ఆర్ అండ్ బి అధికారికి సన్మానించిన ఎడిటర్ లక్ష్మీ నరసయ్య



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన ఇందూరు వార్త తెలుగు దినపత్రిక ఎడిటర్ ముద్రవేణి లక్ష్మీ నరసయ్య రాష్ట్ర చీఫ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి అధికారిగా బాధ్యతలు చేపట్టిన గజవాడ హనుమంతరావు జిల్లా కేంద్రానికి విచ్చేసిన నేపథ్యంలో ఆయనను కలిసి పూలమాలలు వేసి, శాలువతో ఘనంగా సన్మానించారు.

# సివిల్ సప్లైలో అవకతవకలపై బీఆర్ఎస్ న్యాయపోరాటం..

### హైకోర్ట్ లో పిల్ దాఖలు చేసిన బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి..



**అక్షర విజేత నర్సంపేట**/పక్కా ఆదారాలతో పిల్ దాఖలు..విచారణ చేపట్టిన హైకోర్ట్ చీఫ్ జస్టిస్ దర్మాసనం..నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ అదికారులకు ఆదేశించిన హైకోర్టు..బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తున్నా బిడ్డర్ల కాలపరిమితి పొడిగించడం ప్రభుత్వమే అక్రమాలకు లైసెన్స్ ఇచ్చినట్టన్న బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి..-కదులుతున్న డొంక.1100 కోట్ల ప్రభుత్వ సొమ్ము అక్రమార్కుల పాలు..లి-వివరాల్లోకి వెలితే.- కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ సివిల్ సప్లై కార్పోరేషన్ లో బారీ స్కామ్.- టెండర్ విలువ కంటే అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని,తద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఖజనా ఖాలీ అవుతుందని హైకోర్ట్ లో పిల్ (ప్రజాప్రయోజన వాజ్యం) దాఖలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి- పిల్ నంబర్ 34/24- తెలంగాణా హైకోర్ట్ చీఫ్ జస్టిస్ ముందు ఈ రోజు పిల్ విచారణకు వచ్చింది- పిల్ సందర్బంగా వాదనలు విన్న దర్మాసనం అందులో భాద్యులుగా చేర్చిన అందరికి నోటీసులు జారీ చేయండని ఆదేశాలిచ్చింది.- నాలుగు వారాల సమయంలో కౌంటర్ దాఖలు చేయాలని దర్మాసనం తెలిపింది.- క్వింటాల్ కు 2007 రూపాయలకు టెండర్ వేసి,రాష్ట్రప్రభుత్వానికి 2007 రూపాయలే డబ్బులు చెల్లిస్తూ దాన్యం వేసిన బిడ్డర్స్ నాలుగు ఏజెన్సీలు మిల్లర్ల దగ్గర ఉన్న దాన్యం ఎత్తకుండా,బ్యాంకు ఎకౌంట్ లద్వారా 2230 రూపాయలు వసూలు చేస్తున్నారు.అందుకు సంబందించిన పూర్తి ఆదారాలు ఫిల్ లో దాఖలు చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి- క్వింటాల్ కు 223,ఒక టన్నుకు 2230 రూపాయలు అందనంగా వసూల్ చేస్తున్న ఎజెన్సీలు- 38 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం టెండర్ పద్దతిలో ప్రభుత్వం ఈ నాలుగు ఏజెన్సీలకు కట్టబెట్టింద- ప్రభుత్వం,ఏజెన్సీ మద్య జరిగిన టెండర్ అగ్రిమెంట్ పొందుపరిచిన టర్మ్స్ %౮% కండిషన్స్ లో కూడా 874 కోట్ల వాయిలషన్స్ జరిగాయి.- అందులో ముఖ్యంగా దాన్యం ఎత్తకుండానే మిల్లర్ల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారు.- అదనపు డబ్బులు బిడ్డర్ తీసుకుని టెండర్ డబ్బులు మాత్రమే సివిల్ సప్లై కార్పోరేషన్ కు చెల్లిస్తున్నారు.- మిల్లర్లు దగ్గర డబ్బులు వసూలు చేసిన తర్వాతనే దాన్యం రిలీజింగ్ ఆర్డర్ ప్రభుత్వం ఇస్తుంది- దాన్యం ఎత్తకపోవడం ద్వారా మార్కెట్ ఫీజ్ ప్రభుత్వం నష్టపోతుంది..మార్కెట్ ఫీజ్ సైతం టెండర్ పొందిన ఏజెన్సీ కట్టాలని రూల్ ఉంది..హమాలీ చార్జెస్,ట్రాన్స్ పోర్ట్ చార్జీలు సైతం సంబందిత ఏజెన్సీలకు మిగులుతున్నాయి- దాన్యం ఎత్తకుండా కేవలం డబ్బుల తతంగమే నడవటం అది పూర్తి చట్ట విరుద్దం- బిడ్డర్ ప్రభుత్వానికి మద్య అగ్రిమెంట్ లో ప్రభుత్వానికి డబ్బులు చెల్లించిన అనంతరమే దాన్యం విడుదల ఆర్డర్, దాన్యాన్ని లిఫ్ట్ చేయాలని స్పష్టంగా ఉంది.- బిడ్డర్ ప్రభుత్వానికి డబ్బులు చెల్లించకుండా పూర్తి చట్టవిరుద్దంగా వ్యవహరిస్తున్నట్టు బీఆర్ఎస్ పార్టీ రాతపూర్వకంగా పిర్యాదు చేసింది.- అయినప్పటికి ప్రభుత్వం, అదికారులు వారికున్న 90 రోజుల వాలిడిటి పిరియడ్ లోపే పిర్యాదు చేసినప్పటికి అదికారులు,ప్రభుత్వం పట్టించుకోలేదు.- ఈ వ్యవహారంలో పెద్దల హస్తం ఉందని,టెండర్ కాలపరిమితి ముగిసినా మళ్ళి వారికే రెండు కాలపరిమితిని పెంచడం నిబందనలకు విరుద్దం.- అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దీని వెనక పెద్దలు ఉన్నారని అర్థం అవుతుంది.- టెండర్లకు విరుద్దంగా అక్రమ వసూళు ళ్ళ,ఇటివల సన్నబియ్యం టెండర్లలో నిర్ణయించిన దర ఇవన్నీ బేరిజు వేసుకుంటే దాదాపు 1100 కోట్ల రూపాయల నష్టం ప్రభుత్వానికి వస్తుంది.- అదనపు వసూళ్ళు మాత్రం ప్రైవేటు వ్యక్తులకు వస్తున్నయ్..- ప్రైవేటుగా వసూలు చేసిన సొమ్ము ప్రభుత్వానికే రావాలి,సివిల్ సప్లై కార్పోరేషన్ కు చెందాలని,కార్పోరేషన్ నిలబడాలని ,భవిష్యత్ లో రైతులకు మద్దతు దరను చెల్లించే శక్తి కార్పోరేషన్ కోల్పోకూడదని అలా జరగాలంటే ఇలాంటి నష్టాలను,ఆక్రమనలను అరికట్టాలని,వసూలైన డబ్బులను కార్పోరేషన్ కు వచ్చే విదంగా ఆదేశాలివ్వాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ ను ఆశ్రయించిన బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి. పెద్ది సుదర్శన్ రెడ్డి వేసిన ఫిల్ పై వాదనలు విన్న దర్మాసనం,నాలుగు వారాల్లో సమాదానం చెప్పాలని,కౌంటర్ దాఖలు చేయాలని సంబందిత అదికారులకు కోర్టు ఆదేశించింది..

# మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి** : ధన్ పాల్ లక్ష్మీ బాయ్ అండ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని కిసాన్ షాపింగ్ మాల్ ఎదుట మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధన్ పాల్ లక్ష్మీ బాయ్ అండ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత పదిహేను ఏళ్ల నుండి మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కాలుష్య నివారణకు భావి తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని బహుమతి అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. నగరంలోని మండపం నిర్వాహకులు దయచేసి పీఓపీ విగ్రహాలు కాకుండా, వీలైనంత వరకు మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. కాలుష్య నివారణకు తన వంతు సహకారంగా ఈ సంవత్సరం వెయ్యి మట్టి గణపతులను మండపాలకు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా నగర ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధన్ పాల్ లక్ష్మి బాయి విట్టల్ గుప్త ట్రస్ట్ సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సామాజిక వర్గానికి పెద్ద పీట వేసిన కాంగ్రెస్ అధిష్టానం

### మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షుడి నియామకం పట్ల కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు

### కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ సాంబయ్య గౌడ్



అక్షర విజేత నర్సంపేటతెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ను ఏఐసీసీ ఎంపిక చేసినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు అభివందనాలు తెలియచేసారు నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్. కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ రాష్ట్ర నాల్గవ పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ని నియమించడంపై వారు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గౌడ సామాజిక వర్గాన్ని గుర్తించి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్లమెంటు సభ్యులు ఇండియా కూటమి అధ్యక్షురాలు సోనియా గాంధీ ,పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ పక్ష నేత పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ తెలంగాణలో గౌడ సామాజివర్గానికి పెద్దపీట వేసి ప్రత్యేకంగా గుర్తించినందుకు గాను వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, మహేష్ కుమార్ గౌడ్ నిబద్ధతగల పార్టీ కార్యకర్తగా విద్యార్థి సంఘం నాయకుడిగా కొనసాగి నేడు పిసిసి అధ్యక్షుడిగా ఎదగడం వారి నిబద్ధతకు నిదర్శనం అని వారికి ఈ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు వారికి పీసీసీ అధ్యక్ష పదవి ఇప్పించడంలో పూర్తిస్థాయిలో సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, అన్నారు.

## ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు..

మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి..



అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలన్నీ తొలిగి వెలుగులు నిండాలని.. మహా గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ మాజీమంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రజలందరికీ వినాయకచవితి శు భాకాంక్షలు తెలిపారు. గణేష్ నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని సూచించారు. ఆ గణనాదుని ఆశీర్వాదంతో ప్రకృతి కరుణించి.. వాతావరణం అనుకూలించి ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. కులమతాలకతీతంగా జరుపుకునే వినాయక చవితి నవరాత్రి పూజలు పలించి.. ప్రజల కోరికలు నెరవేరాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## కేశఖండన మహోత్సవం కార్యక్రమం లో ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్



అక్షర విజేత, నారాయణఖేడ్ అందోల్ నియోజికవర్గం రాయికోడ్ మండల్ నాలా బల్లి గ్రామానికి చెందిన డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దప్ప పాటిల్ గారి మనవడి కేశఖండన మహోత్సవం కార్యక్రమం లో ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ పాల్గొని చిన్నారుడిని ఆశీర్వాధించి శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి లు జి. అంజయ్య, సుభాష్ పాటిల్, మల్లికార్జున్ పాటిల్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింలు,నాయకులు ఎండి.సుల్తాన్ హన్మాగౌడ్,తదితరులు పాల్గొన్నారు

## మరణించిన ఎద్దుకు ప్రభుత్వం ఆదుకోవాలి

మాజీ సర్పంచ్ శోభవతి శేరికార్

అక్షర విజేత, నారాయణఖేడ్: నారాయణఖేడ్ సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం ఉజ్లంపాడు కి చెందిన రైతు కిషన్ కొడుకు రాథోడ్ నెహ్రూ ఎద్దు పొలంలో శు క్రవారం పిడుగు పడి మరణించిందని,పెంచుకున్న ఎద్దు చనిపోవడంతో కిషన్ రాథోడ్ విలపించారు. కుటుంబ ఆర్థికంగానష్టం జరిగిన రైతుకు ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య శిబిరం

అక్షర విజేత, నందిపేట్ : నందిపేట్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరన్ని శుక్రవారం నిర్వహించారు. జిల్లా ఆయుష్ విభాగం డిపిఎం డాక్టర్ వందన రెడ్డి, ధన్వంతరి విగ్రహానికి పూలమాలలు వేసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వృద్ధులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఫార్మసిస్ట్ వింధ్య పోశెట్టి, ఆస్పత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజాభిప్రాయం లేకుండా పనులకు ఎలా అనుమతులు ఇస్తారు.

భావితరాలను నాశనం చేసే వాటిని ప్రోత్సహించకండి.

ప్రజలను ఇబ్బందులు పెట్టి పనులు చేయకండి.

హై టెన్షన్ విద్యుత్ లైన్ మార్కింగ్ మార్చాలి.

పోమాల్ పల్లి మీదగా హై టెన్షన్ లైన్ వద్దంటూన్న ప్రజలు..

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతి అందజేసిన పోమాల్ పల్లి గ్రామస్తులు.

సమస్య ను పరిశీలిస్తానని ఎమ్మెల్యే హామీ



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:ప్రజాభిప్రాయం లేకుండా పనులకు ఎలా అనుమతులు ఇస్తారని ప్రశ్నిస్తున్నారు పోమాల్ పల్లి గ్రామ సీనియర్ నాయకులు..భావితరాలను నాశనం చేసే వాటిని ప్రోత్సహించకండని,అలాంటి వాటిని దూరంగా పెట్టాలని కోరుతున్నారు పోమాల్ పల్లి గ్రామస్తులు..కేశంపేట మండల పరిధిలోని పొమాల్ పల్లి గ్రామ సమీపం నుంచి 765 కె వి ఏ హై టెన్షన్ విధ్యుత్ లైన్ నిర్మాణం చెపట్టడం మార్చాలంటూ మాజి సర్పంచ్ నిదురం కృష్ణయ్య ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలిసి వింతపత్రం అందజేశారు.ఈ సందర్బంగా మీడియా ద్వారా మాట్లాడుతూ,,హై టెన్షన్ విధ్యుత్ లైన్ నిర్మాణం చెపట్టడం వల్ల ఇటు ప్రజలకే కాదు ఇటు జంతువులకు తీరని నష్టం కలిగే అవకాశం ఉందని అన్నారు. భావితరాలకు వారదులు,ఎదిగే వారసులు పిల్లల జీవితాలు పూర్తిగా నాశనం అయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని మండిపడ్డారు.ప్రజలను ఇబ్బందులు పెట్టె పనులు చేయకండని సూచించారు.ముందుగా ఇచ్చిన మార్కింగ్ విధంగానే విద్యుత్ లైన్ నిర్మాణం చేపటాలని కోరారు.మహేశ్వరం నుంచి జడ్చర్ల వరకు నిర్మిస్తున 765 కె వి ఏ హై టెన్షన్ విధ్యుత్ లైన్ మార్కింగ్ మార్చాలని కోరారు.గ్రామ సమీపంలో నుంచి విద్యుత్ లైన్ వస్తే గ్రామ విస్తరణకు ప్రమాదం పొంచి ఉందని ఎమ్మెల్యే కు వివరించారు.గ్రామానికి అతి సమీపంలో నుంచి విద్యుత్ లైన్ వేస్తె భవిష్యత్తులో ప్రమాదాలు అవకాశాలు ఉన్నాయని తెలిపారు.అత్యంత ప్రమాదకరమైన విద్యుత్ లైన్ ను తమ గ్రామానికి దూరంగా వేయించాలని కోరారు.ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ,మీ గ్రామం నుండి వెళ్లే విద్యుత్ లైన్ సమస్యను పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఆర్డీవో కు వినపత్రాన్ని కూడా అందజేశారు.ఎమ్మెల్యే ను కలిసిన వారిలో మాజీ ఉపసర్పంచ్ అనుమగల రమేష్,సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి,పూజారి రవి శర్మ,గ్రామస్తులు ముత్యాల్ రెడ్డి,కర్ణకోట శ్రీనివాసులు,మహేష్,అంజయ్య,మస్తాన్,ఎల్లయ్య,బండ కృష్ణ,మల్లయ్య,యాదయ్య,దాసరి నర్సింలు ఉన్నారు...

## ఆర్థిక సాయం అందజేసిన హెల్పింగ్ అండ్ హ్యాండ్స్ సేవా సంస్థ

అక్షర విజేత, ఆర్మూర్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన వేల్పూర్ గ్రామానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ వేల్పూర్ ఆధ్వర్యంలో వేల్పూర్ గ్రామానికి చెందిన గల్ఫ్ బాధితులు ఎరుకల ఎల్లయ్య కు సేవా సంస్థ ద్వారా 5,000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ అధ్యక్ష, వెన్న మురళి, కార్యదర్శి మోహన్ మాట్లాడుతూ బాధిత వ్యక్తి గత కొద్ది సంవత్సరాల క్రితం పొట్ట కూటి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి, పని చేస్తున్న సమయంలో కాలు జారీ కింద పడటం వల్ల వెన్నుపూసకు బలమైన గాయం అయిందన్నారు. అప్పటి నుండి చికిత్స కోసం ఎక్కువ మొత్తం లో ఖర్చు చేసిన ఫలితం కనిపించలేదని వారు పేర్కొన్నారు. నిరుపేద కుటుంబం కావడం వల్ల చేసేది లేక ధాత కోసం ఎదురు చూస్తూ ఉండగా హెల్పింగ్ హాండ్ సేవా సంస్థ బాధిత వ్యక్తి గురించి తెలుసుకొని, తమకు తోచిన సహాయం అందించి అతనికి, వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ ఉపాధ్యక్షుడు బాల సాయిలు, కోశాధికారి



బాల్రాజ్, సభ్యులు, రజనీకాంత్, గంగా ప్రవీణ్, సందీప్, జైపాల్, శ్రవణ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భీంగల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కు ఘన సన్మానం

అక్షర విజేత, ఆర్మూర్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన భీంగల్ లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్.సతీష్ కు సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన ఉత్తమ అవార్డుల అందజేత కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నాల ప్రభాకర్ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ అధ్యాపకునిగా అవార్డు అందుకోవడం జరిగింది. శుక్రవారం భీంగల్ మండల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ఉత్తమ అధ్యాపకునిగా అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్.సతీష్ ను భీంగల్ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం పూలమాలలు వేసి, శాలువాలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భీంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం సభ్యులు మాట్లాడుతూ భీంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తూనే, విద్యార్థులకు కామర్స్ బోధిస్తూ, ఉన్నత స్థాయికి విద్యార్థులు చేరే విధంగా కృషి చేయడం పట్ల, రాష్ట్ర అధ్యాపకునిగా ఉత్తమ అవార్డు అందుకోవడం భీంగల్ డిగ్రీ కళాశాలకు గర్వకారణమని డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం కొనియాడారు.



## శ్రావణ మాస ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

అక్షర విజేత,నారాయణఖేడ్ సంగారెడ్డి జిల్లానాగలిగిద్ద మండలం మెగ్యానాయక్ తండలో భవానీ మాత మందిరంలో శుక్రవారం శ్రావణమాసం ముగింపు కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవిదాస్ మహారాజు ఆశీస్సులు తీసుకున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ తాజా మాజీ సర్పంచ్ అనిత శివరాం, నాయకులు వెంకట్ నాయక్, రాథోడ్ లక్ష్మణ్, పర్లాల్, దిగంబర్ గ్రామ ప్రజలు భక్తులు తదితరులు ఉన్నారు.



అక్షర విజేత

# కందుకూర్ ను మున్సిపాలిటీగా చేయాలి నేతల డిమాండ్



**ప్రజాభిప్రాయ సేకరణ చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం**

**మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలానికి నాల్గో సిటీ రావటంతో ఈ ప్రాంతం మహానగరంగా మారనుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. తుక్కుగూడ కార్యాలయంలో కేఎల్ఆర్ ను కలిసి కందుకూర్ ను మున్సిపాలిటీగా మార్చాలని హస్తం నేతలు కోరారు. జనాభా పెరగటం, ఫార్మాసిటీ, ఫోర్త్ సిటీతో మరింత అభివృద్ధి కానుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మండలంలోని 16 గ్రామాలను విలీనం చేసి మున్సిపాలిటీగా మారిస్తే బాగుంటుందని కందుకూర్ మండల నాయకులు కేఎల్ఆర్ దృష్టికి తెచ్చారు. ఈమేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందిస్తామని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. ఇప్పటికే మహేశ్వరం మండల కేంద్రాన్ని 12 గ్రామపంచాయతీలతో మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు కె ఎల్ ఆర్ తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ చేసి ముఖ్యమంత్రికి పంపుతామని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ నేతలకు చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మహానగరంగా మార్చుతామని సీఎం రేవంత్ రెడ్డి, హామీ ఇచ్చిన విషయాన్ని కేఎల్ఆర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దేపా భాస్కర్ రెడ్డి, జంగారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ అలే కుమార్, బంగారు గళ్ళ లాజర్, చంద్రయ్య, కందుకూరు,మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

# మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో మహా నవగ్రహ యాగం



అక్షర విజేత గజ్వేల్ :సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని మాజీ సీఎం కెసీఆర్ తన వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం రోజున మహా నవగ్రహ యాగం కెసిఆర్ దంపతులు నిర్వహించారు.యాగశాలలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నవగ్రహ యాగం ఎదుట జ్యోతి ప్రజ్వలన చేసి యాగం ప్రారంభించారు.యాగం నిర్వహణంగా కొనసాగేందుకు గాను ముందుగా మహాగణపతి పూజ నిర్వహించారు.అనంతరం నవగ్రహ యాగంలో మహా మంగళ హారతి,పుష్పాభిషేకం,అష్టావధాన,సేవ తదితర కార్యక్రమాలు కెసిఆర్ దంపతుల చేతుల మీదుగా వేద పండితులునిర్వహించారు.అనంతరం గులాబీ అధినేత కెసీఆర్ దంపతులు తీర్థ ప్రసాద వితరణము గావించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు,ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు,బిఆర్ఎస్ పార్టీ ఎంపీలు,జెడ్పిటిసిలు నియోజకవర్గ పార్టీ పెద్దలు సీనియర్ నాయకులు,ఎర్రవల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పందివాగు బ్రిడ్జి స్థానంలోహై లెవల్ బ్రిడ్జి నిర్మించాలి

**వర్షాలకు దెబ్బ తిన్న రాగంపేటఆర్నకొండ రోడ్డు పునర్నిర్మాణానికిప్రతిపాదనలు పంపాలి**

**బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



అక్షరవిజేత,చొప్పదండి:చొప్పదండి మండలంలో ఇటీవలి కురిసిన భారీ వర్షాలకు ఆర్నకొండ నుంచి రాగంపేట వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని ఆర్నకొండ సమీపంలో కల్వర్టు వద్ద ఇప్పటికే మంజూరై ఉన్న సైడ్ డ్రైన్ పనులను గుత్తేదారుకు అప్పగించి పనులు ప్రారంభింపజేయాలని కల్వర్టును రిపేర్ చేసి వరద నీరు రోడ్డు పైకి రాకుండా చూడాలని అదేవిధంగా ఆర్నకొండ - గోపాలరావుపేట రోడ్డు ధ్వంసం అయినందున పునర్నిర్మానం చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చొప్పదండి ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రహదారికి రెండు కిలోమీటర్ల దూరంలో చిన్నపాటి వర్షం పడ్డా కూడా రాగంపేట రెవెన్యూ గ్రామం నుంచి మొదలుకొని గోపాల్ రావు పేట వరకు ద్వీపకల్పంలా మారిపోవడం 21వ శతాబ్దం వింత అని ప్రభుత్వం సత్వరం చర్యలు తీసుకొని పంది వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు.

# ఖేడ్ లో ఘనంగా 68 వసంతాల ఎల్ ఐ సి వేడుకలు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

అక్షర విజేత,నారాయణఖేడ్ :దేశంలో అత్యుత్తమ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ అయినా ఎల్ఐసి 68 వసంతాలు సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ లతీపోద్దిన్ డెవలప్మెంట్ ఆఫీసర్ షణ్ముఖం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ సన్మానంను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖేడ్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ చేసిన సేవలను గుర్తించి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాలూకా పరిధిలోని ఎల్ఐసి ఏజెంట్ వెంకటేశం సంగారెడ్డి మాధవరావు తుకారం రమేష్ గౌడ్ గణపతి అశోక్ దుర్గయ్య పండరి తదితరులు క్విజ్ పోటీలలో పాల్గొన్నారు . దేశంలోనే అత్యుత్తమమైన ఇన్సూరెన్స్ సంస్థ ఎల్ఐసి జీఎస్టీ ద్వారా దేశానికి 25 వేల కోట్లు చెల్లించిందన్నారు . ప్రస్తుతం వరద బాధితులకు తెలంగాణలో 50 లక్షల పైగా సహాయం అందించడంతోపాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు . ప్రతి వ్యక్తి పొదుపును అలవర్చుకొని తన కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవడానికి ఈ ఎల్ఐసి సంస్థ ఉపయోగపడుతుందన్నారు . ప్రతి ఒక్కరు ఈ సంస్థ ద్వారా లబ్ధి పొంది ఎందరో కుటుంబాలలో వెలుగులు నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు




# అశ్వత్థ పత్రాలపై గణనాథుల చిత్రాలు గుండు శివ కుమార్

అక్షర విజేత,నారాయణఖేడ్ : సంగారెడ్డి జిల్లా ఖేడ్ పట్టణానికి చెందిన లీప్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ శుక్రవారం నవ రాత్రులు తొమ్మిది రూపాలలో గణనాథులువినూత్నంగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూప్రతి ఒక్కరూ వినాయక చవితి రోజు ఒక్కొక్కరు ఒక్కో రూపం లో వినాయకుడిని పూజిస్తారని,గౌరమ్మ తనయుడు పసుపుతో చేసిన రూపం అతి పవిత్రమైనదని .ప్రస్తుతం ఎన్నో ఎన్నెన్నో రూపాలలో వినాయకులను తయారు చేస్తున్నారని,.ఎన్నో రూపాల్లో పూజలందుకుంటున్నాడు. ఏ కార్యక్రమం చేసిన మొదట వినాయక పూజ చేయాల్సిందే...వినాయక చవితి సందర్భంగా నవ రాత్రులలో భాగంగా ఒక్కోరోజు ఒక్కో రూపంలో రావి ఆకులపై వినాయక రూపాలను మలిచి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజవర్గం మోర్తాడ్ మండలంలోని వడ్డాట్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ మహేష్ తల్లి మరణించిన విషయాన్ని తెలుసుకొని, వారి కుటుంబాన్ని శుక్రవారం మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరమర్శించారు. మోర్తాడ్ మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన మిట్టపల్లి రాజేందర్ కు హార్ట్ సర్జరీ కావడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోని, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెడ ఏలియా, తాజా మాజీ మండల ఎంపీపీ శివ లింగు శ్రీనివాస్, మండల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పరస దేవన్న, గంగన్న, ధర్మోరా ఎంపీటీసీ, వడ్డేట్ మాజీ ఉపసర్పంచ్, గంధం మహిపాల్, పలువురు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు..

**మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి..**

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలన్నీ తొలిగి వెలుగులు నిండాలని.. మహా గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ మాజీమంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. ఆ గణనాదుని ఆశీర్వాదంతో ప్రకృతి కరుణించి.. వాతావరణం అనుకూలించి ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. కులమతాలకతీతంగా జరుపుకునే వినాయక చవితి నవరాత్రి పూజలు పలించి.. ప్రజల కోరికలు నెరవేరాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు

**ప్రజలకు విజ్ఞప్తి , మట్టి గణపతులను పూజించండి పర్యావరణని కాపాడండి కేఎల్ఆర్**



అక్షర విజేత మహేశ్వరంమహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తు, ఈ ఏడాది మట్టి వినాయకులను మాత్రమే ఉపయోగించాలని ఇది మన పర్యావరణాన్ని సంరక్షించడానికి మనందరం కృషి చేయాలని మట్టి గణపతుల వాడకంతో,నీటి కాలుష్యం తగ్గుతుంది,పర్యావరణ హానికరం కాని రసాయనాల వాడకం తగ్గుతుంది,స్థానిక మట్టితో తయారుచేసిన విగ్రహాల ద్వారా శిల్పులకు ఉపాధి కలుగుతుంది. మూగజీవాలు చెరువుల్లో తాగునీరు త్రాగడం వల్ల వాటికి ఎలాంటి హాని కలగకుండా ఉంటుంది. చెరువులలో ఉండే చేపలకు కూడా హాని కలగకుండా ఉంటుంది,మన పర్యావరణాన్ని కాపాడుతూ, సంప్రదాయాన్ని పాటిస్తూ ఈ వినాయక చవితి పండుగను మట్టి గణపతులతో ఘనంగా జరుపుకుందాం. ఈ నిర్ణయం మన భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందిస్తుంది. అందరూ మట్టి వినాయకులను వాడి, ఈ పర్యావరణ అనుకూల కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రతి గ్రామాలలో మట్టి గణపతులను అందజేయాలని లిమహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, కేఎల్ఆర్,తెలియజేశారు.

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు



అక్షర విజేత, నందిపేట్ : నిజామాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎమెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు పిసిసి అధ్యక్షులుగా నియామాకమైన సందర్భంగా నందిపేట మండల కేంద్రంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన బీసీ ముద్దుబిడ్డను పిసిసిగా అధ్యక్షుడిగా నియమించడం చాలా గొప్ప విషయమని, కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉందన్న దానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డిసిసిబి మాజీ డైరెక్టర్ మోహన్ రావు, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, ఐలాపూర్ మాజీ సర్పంచ్ సాయిరాం, జిల్లా కాంగ్రెస్ నాయకులు జాకీర్ హుస్సేన్, సాయినాథ్ గౌడ్, శ్రీనివాస్, నందిపేట్ పోశెట్టి, రాజేశ్వర్, జై లింగమయ్య, చకిలం గోపి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని బోధన్ రోడ్డులో మోటార్ సైకిల్ పై వెళ్తున్న ఓ వ్యక్తిని ఐచర్ వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బోధన్ పట్టణంలోని రాకాసిపేటకు చెందిన షేక్ గౌస్ తన ఎక్స్ ఎల్ వా హనంపై నిజామాబాద్ కు వచ్చి తిరుగు ప్రయాణంలో బోధన్ రోడ్డులోని నిజాంప్యాలెస్ వద్ద ఎదురుగా ఐచర్ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో షేక్ అక్కడికక్కడే మృతి చెందారు. బాధితుని భార్య హసీనా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మట్టి ప్రతిమలను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



అక్షరవిజేత,చొప్పదండి:చొప్పదండి మండలంలోని రేవెల్లి పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులు గణేష్ మట్టి విగ్రహాల తయారీలో ఉత్సాహంగా పాల్గొని ఆకర్షణంగా తయారు చేశారు. అనంతరం ముల్కల కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భాద్రపదమాసంలో గణేష్ నవరాత్రోత్సవాలను దేశవ్యాప్తంగా అత్యంత భక్తిశ్రద్ధలతో,నియమ నిబంధనలతో జరుపుకుంటారన్నారు. ప్రస్తుత కాలంలో విగ్రహాల తయారీలో మట్టికి బదులుగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడుతున్నారని,అట్టి ప్రతిమలను నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ లో వాడే క్యాల్షియం సల్ఫేట్ డిహైడ్రేట్ వంటి రసాయనిక దాతువులు నీటిలో కరిగి చేపలు,రొయ్యలు వంటి జలచరాలపై,వాటిని ఆహారంగా తీసుకున్న మానవాళిపై ప్రభావం చూపుతుందని,నీటిని త్రాగడం వల్ల కీళ్ల నొప్పులు,నరాల సమస్యలు,మూత్రపిండాల పనితీరుపై ప్రభావం చూపిస్తుందని,రసాయనిక దాతువులను పీల్చుకోవడం ద్వారా దీర్ఘకాలిక శ్వాసకోస సంబంధ వ్యాధులు తలెత్తే ఆస్కారం ఉందని పరిశోధనలు చెప్తున్నాయన్నారు. అందువల్ల మట్టి గ్రహాల తయారీని ప్రోత్సహించడంలో, పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ముందడుగు వేసి పాలుపంచుకోవాలన్నారు. ప్రతిమల తయారీలో విద్యార్థులకు మెలుకువలను ఉపాధ్యాయులు సుమలత,రోజా రాణి,రాజిరెడ్డి,పద్మ అందించారు.

## పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం

అక్షర విజేత, మోర్తాడ్ : రాష్ట్ర పిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ను కాంగ్రెస్ అధిష్టానం నియామించడం పట్ల బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు సమన్వయంతో రాష్ట్రంతో పాటు, జిల్లా ముఖ్యంగా బాల్కొండ నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, అభివృద్ధిసైతం మరింత జరుగుతుందని అన్నారు. పీసీసీ రాష్ట్ర అధ్యక్షులుగా మహేష్ కుమార్ ఎంపిక కావడం పట్ల ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా అధిక జనాభా ఉన్న బీసీ లకు కాంగ్రెస్ అధిష్టానం న్యాయం చేయడంపట్ల బీసీలు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. జిల్లాకు చెందిన పీసీసీ రాష్ట్ర అధ్యక్షులుగా ధర్మపురి శ్రీనివాస్ మొట్ట మొదటిసారి పీసీసీ అధ్యక్ష పదవి చేపట్టి ఉన్నత స్థాయికి చేరారని, జిల్లాకు చెందిన రెండో వ్యక్తిగా మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్ష పదవి చేపట్టడం పట్ల, బాల్కొండ నియోజవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బాల్కొండ నియోజకవర్గంలో ఆయా మండలా కేంద్రాల, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా బాల్కొండ నియోజకవర్గంలోని గౌడ కులస్తులు సైతం పిసిసి పదవి మహేష్ కుమార్ గౌడ్ కు కట్టబెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు అభినందనలు తెలియజేస్తున్నారు.

## బ్రాహ్మణ కుంట చెరువు పై ప్రజాభవన్ లో పిర్యాదు.

**బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమిని కబ్జా నుండి కాపాడండి.**

**తప్పుడు రిపోర్టులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోండి. బండారి శేఖర్ డిమాండ్**



అక్షర విజేత,చొప్పదండి: అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని, తప్పుడు రిపోర్టులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో ముఖ్యమంత్రి కి పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని కరీంనగర్ జిల్లా కలెక్టరకి, మున్సిపల్, రెవిన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అందుకే హైదరాబాదులోని ప్రజాభవన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. కుంట చెరువు పై తప్పుడు రిపోర్టులు ఇచ్చిన తహసీల్దార్ నరేందర్, ఆర్ ఐ జీవన్ రెడ్డి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెరువు శిఖం భూమి సర్వే నెంబర్ 300 లో పూర్తి విస్తీర్ణం తీసి హద్దులు నిర్ణయించాలని, శిఖం భూమి పక్కనే ఉన్న పట్టభూమి సర్వే నెంబర్ :301 లో పూర్తి విస్తీర్ణం తీయాలని వారు అమ్ముకోగా ఎంత భూమి మిగిలి ఉన్నదో బయట పెట్టాలని డిమాండ్ చేసారు. ప్రస్తుత స్థానికి తహసీల్దార్ రీసర్వే నిర్వహించి చెరువు శిఖం భూమిని కబ్జాదరులా నుండి కాపాడాలని డిమాండ్ చేశారు. భూముల ధరలు పెరగడంతో భూమాపియా కబ్జాదారులు చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేస్తున్నారని విమర్శించారు. చెరువులో ఉన్న అక్రమ నిర్మాణాల ఉంటే కూల్చివేతలో రాజి పడకుండా కూల్చివేయాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణ కుంట కుంట శిఖం చెరువుకు హద్దులు నిర్ణయించినాకే మున్సిపాలిటీ నుండి నిర్మాణం అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చెరువులు కబ్జాదారులకు కాపలాదారులుగా రెవిన్యూ, ఇగిగేషన్ , మున్సిపాలిటీ అధికారులు ఉంటున్నారని ఆరోపించారు. బ్రాహ్మణ కుంట చెరువుకు హద్దులు నిర్ణయించకుండా, ఇరిగేషన్ నుండి ఎన్ఓసీలు లేకుండా మున్సిపల్ కమిషనర్ నిర్మాణ అనుమతులు ఇస్తే కమిషనర్ పై ఆందోళన పోరాటలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజాభవన్లో వినతి పత్రం ఇవ్వడానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి. ప్రశాంత్ కుమార్,పాల్గొన్నారు.

## పత్తి కుంట వద్ద జరిగే గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



అక్షర విజేత రాజేంద్రనగర్గణేష్ నిమర్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ మున్సిపల్ ,పోలీసు, విద్యుత్తు అధికారులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ లో గల పత్తి కుంటను సందర్శించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ డీసీ రవి కిరణ్, ఈ నాగేందర్ గౌడ, రాజేంద్రనగర్ సిఐ క్యాస్ట్రో, ట్రాఫిక్, విద్యుత్ అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

# మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో సర్వసభ్య సమావేశం

## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో మంజూరైన 23 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గము ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి,చెక్కుల అందుకున్న లబ్ధిదారులు సబితా ఇంద్రారెడ్డి,కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి, ప్రసంగం.నా ఊపిరి ఉన్నంతవరకు మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తా...మహేశ్వరం నియోజకవర్గం ను ఓర్వలేక ఇక్కడి అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, కేసీఆర్, నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గమును మీ అందరి సహకారంతో అభివృద్ధి చేసుకున్నాం.అసెంబ్లీలో కొట్లాడి మహేశ్వరం నియోజకవర్గము అభివృద్ధిని కొనసాగిస్తా.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పక్షాల మీద దాడులు, కక్ష సాధింపులు చర్యలు ఎక్కువైనాయి ..ఖమ్మం వరద బాధితులను అపదలో పార్టీ పక్షాన అదుకునేందుకు పోతే ఎమ్మెల్యేల పై కాంగ్రెస్ పార్టీ దాడులకు పాల్పడ్డారు,ప్రజలు అన్ని గమనిస్తున్నారు.. పాలు నీళ్లు ప్రజలే తెలుస్తారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్,,డిప్యూటీ మేయర్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్లు, ఫ్లోర్లీడర్లు, సీనియర్ నాయకులు, మున్సిపల్ కమిషనర్, బాలాపూర్ ఎమ్మార్వో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# చట్టం ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** చట్టం మాసపత్రిక ప్రత్యేక సంచికను శుక్రవారం హైదరాబాద్‌లోని బూర్గుల రామక్రిష్ణ భవన్‌లోని మీడియా అకాడమీ కార్యాలయంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా రంగంలో విలువలకు ప్రాధాన్యమిస్తూ పత్రిక రంగంలో నెలకొన్న పోటీని తట్టుకొని చిన్న పత్రికలు కొనసాగడం అభినందనీయమని అన్నారు. ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతూ ముందుకు సాగుతున్న చట్టం పత్రికాధిపతి సిరిగాద ప్రసాద్ ను ఆయన అబినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చిన్న, మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్, రాష్ట్ర నాయకులు మాతంగి దాసు, వెంకటయ్య, టియూడబ్ల్యూజే ఐజేయు నిజామాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎడ్ల సంజీవ్, ప్రధాన కార్యదర్శి బాలాజీ, కోశాధికారి చట్టం సిఈఓ సిరిగాద ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవ్ రెడ్డి, జాతీయ



కార్యవర్గ సభ్యులు చింతల గంగాదాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రమోద్ గౌడ్, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బైర శేఖర్, ఉపాధ్యక్షులు జెట్టి గోవింద రాజు, అక్రిడిటేషన్ కమిటి సభ్యులు కొక్కు రవి, పాకాల నర్సింలు, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుంకరి రాజేశ్, సంఘుంకార్ ధనుంజయ్, సీనియర్ పాత్రికేయులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో వర్షాలకు ఇండ్లు కూలిన కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**అక్షర విజేత:చిగురుమామిడి:**ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారం చేపట్టాక కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకాని హామీలను సంక్షేమ పథకాల పేరుతో మొదట హడావిడిగా ప్రారంభిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆరోపించారు.శుక్రవారం చిగురుమామిడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో కూలిపోయిన ప్రతి ఇంటికి కనీస అవసరాల కోసం 30 వేల రూపాయలు ప్రభుత్వం తరపున వెంటనే నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతుల రుణమాఫీ రెండు లక్షలపైన ఉన్న వాటిని కూడా పరిగణలోకి తీసుకొని ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు.వరదలతో రోడ్లు ధ్వంసం అయ్యాయని పలు గ్రామాలకు వెళ్ళడానికి బ్రిడ్జీలు లేక రాకపోకలు నిలిచిపోయాయని ఎగ్లాస్పూర్ మీదుగా రేకొండ వరకు వెళ్ళడానికి బ్రిడ్జి,రోడ్డుకు గత ప్రభుత్వం రెండు కోట్ల 25 లక్షల రూపాయలు మంజూరు చేసిందని అనివార్య కారణాలవల్ల పనులు జరగలేకపోయాయని,కరీంనగర్-కోహెడ ప్రధాన రహదారిలో ఇందుర్తి ఎల్లమ్మ వాగు వద్ద ప్రతి వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు,వాగుపై హై లెవల్ బ్రిడ్జీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు,రహదారిలో వాగుపై బ్రిడ్జి లేక గత 40 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేక ఉందన్నారు.హుస్నాబాద్




శాసనసభ్యుడు,రోడ్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గ సమస్యలపై శ్రద్ధ వహించి అధికారులతో మండలంలోని అన్ని గ్రామాల రోడ్లను పరిశీలించి తక్షణమే రోడ్లు బాగుచేయించాలన్నారు.మండలంలోని పలు గ్రామాల్లో వీధి కుక్కల బెడద తీవ్ర స్థాయిలో ఉందని నవాబుపేటలో చిన్నారిపై కుక్కలు దాడిచేస్తే ఇప్పటివరకు అధికారులు,ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు.స్కూలుకు వెళ్లే చిన్నారులపై విచక్షణ రహితంగా వీధి కుక్కలు దాడి చేసిన కూడా కనీస చర్యలు చేపట్టలేని గ్రామ పంచాయతీ కార్యదర్శి,ప్రత్యేక అధికారులు అని ఎద్దేవాచేశారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకవరం శివప్రసాద్,మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు,తాజా మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్,రైతు సంఘం నాయకులు నాగేల్లి రాజిరెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొలుసు దొంగ అరెస్టు

**అక్షర విజేత,ఏర్గట్ల** బాల్కొండ నియోజకవర్గంలోని మెండోరా , మోర్తాడ్, ముప్కాల్, ఏర్గట్ల ప్రాంతాల్లో గొలుసు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు భీంగల్ సిఐ నవీన్ తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. శుక్రవారం ఏర్గట్ల ఎస్సై డి.రాము తన సిబ్బందితో ఏర్గట్ల మండల కేంద్రంలోని అయ్యప్ప గుడి వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహించామన్నారు. అక్కడ వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా మెండోరా మండలం దూదిగాం గ్రామానికి చెందిన చవాన్ కిరణ్ సింగ్ అనే యువకుడు అనుమానాస్పదంగా కనిపించడంతో అతన్ని పట్టుకుని విచారించడంతో నాలుగు చైన్ స్నాచింగ్ కేసులు కొలిక్కి వచ్చాయమన్నారు. నాలుగు చైన్ స్నాచింగ్ కేసులలో మూడు బంగారు చైన్ లతో పాటు పల్సర్ బైక్ స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. చైన్ స్నాచర్ ను పట్టుకోవడంలో ఏర్గట్ల ఎస్సై రాము , సిబ్బంది పనితీరును సిఐ అభినందించారు.

# వరదనష్టాలను పరిశీలించేందుకు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి:**శుక్రవారం హెలికాప్టర్లో విచ్చేసిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మామిళ్లగూడెం టోల్ ప్లాజా వద్ద రాష్ట్ర మంత్రులు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్లాల్ పవర్ స్వాగతం పలికారు. సూర్యాపేట ఖమ్మం జాతీయ రహదారి పక్కన మామిళ్లగూడెం టోల్ ప్లాజా వద్ద గల హెలికాప్టర్లో మంత్రులు శుక్రవారం మధ్యాహ్నం వచ్చారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు జలాశయం కింద వరద ముప్పులకు గురైన ప్రాంతాలను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్వాగతం పలికారు. ఖమ్మం పర్యటన అనంతరం తిరిగి హెలిపాడు వద్దకు వచ్చి హెలికాప్టర్లో తిరిగి ప్రయాణం అయ్యారు.

# 28న జాతీయ లోక్ అదాలత్

## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** న్యాయా స్థానాలలో న్యాయ వివాదాలను న్యాయార్థుల రాజీమేరకు పరిష్కరించడానికి వీలుగా సెప్టెంబర్ 28న జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల తెలిపారు. సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతితో కలిసి జిల్లాకోర్టులోని తన ఛాంబర్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా పోలీసులు, కార్యనిర్వాహక వర్గం రెండు ప్రభుత్వ వ్యవస్థల సిబ్బంది, అధికారులు అధికారిక విధులలో తీరిక లేకుండా ఉంటారనే నేపథ్యంలో సెప్టెంబర్ 14న నిర్వహించాల్సిన లోక్ అదాలత్ ను 28కి వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోర్టులతో పాటు ఆర్మూర్, బోధన్ కోర్టులలోని హాళ్ళలో లోక్ అదాలత్ లు కొనసాగుతాయని అన్నారు. సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులను రాజీ పద్ధతిన పరిష్కరించి అవార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. కక్షిదారులు సలహాలు సూచనల కొరకు ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ కోర్టులలోని న్యాయసేవ అధికార సంస్థ కార్యాలయాలలో సంప్రదించాలన్నారు.

# వ్యక్తి మృతి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని బోధన్ రోడ్డులో మోటార్ సైకిల్ పై వెళ్తున్న ఓ వ్యక్తిని ఐచర్ వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బోధన్ పట్టణంలోని రాకాసిపేటకు చెందిన షేక్ గౌస్ తన ఎక్స్ ఎల్ వా హనంపై నిజామాబాద్ కు వచ్చి తిరుగు ప్రయాణంలో బోధన్ రోడ్డులోని నిజాంప్యాలెస్ వద్ద ఎదురుగా ఐచర్ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో షేక్ అక్కడికక్కడే మృతి చెందారు. బాధితుని భార్య హసీనా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన బాల్య మిత్రులు



అక్షర విజేత చెన్నారావుపేటచెన్నారావుపేట గ్రామానికి చెందిన పున్నం రాజు తీవ్ర అనారోగ్యం మరణించడంతో తనతో పాటు చదువుకున్న బాల్యమిత్రులు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 14000/- రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి రాజేష్ దొంతి సతీష్ గౌడ్, నన్నెబొయిన రమేష్ యాదవ్ మంద రమేష్,మాచర్ల రమేష్ అమ్మ రాజేష్, బండారి రాజ్ కుమర్ భూషబోయిన సతీష్,రాజిరెడ్డి,రాజేష్ సంపత్ కృష్ణ ప్రసాద్ నాగరాజు రవి సంపత్ చైతన్య రెడ్డి రాజేష్ అనుదీప్ రెడ్డి రాజేంద్రప్రసాద్ రాజ్ కుమార్ ఆకుల కీర్తి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు,

## పంటపొలాలకు తక్షణ పరిహారం చెల్లించాలి

### మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి

అక్షరవిజేత, పాపన్నపేటఇటీవల ఉమ్మడి మెదక్ జిల్లా



వ్యాప్తంగా కురిసినటువంటి భారీ వర్షాల వల్ల నష్టపోయినటువంటి పంట పొలాలకు తక్షణమే రైతు పంటలవారీగా నష్టాన్ని అంచనా వేసి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేసి, బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మెదక్ మాజీ ఎమ్మెల్యే పి శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని శశిధర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రోడ్డు పై ఏర్పడిన గుంతలను పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు

### రాజేంద్ర నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నర్సింహా గౌడ్

అక్షర విజేత రాజేంద్ర నగర్రాజేంద్ర నగర్ సర్కిల్ ల్లోని దుర్గానగర్ చౌరస్తాలో నిత్యం కురుస్తున్న వర్షాలతో ఏర్పడిన గుంతలను రాజేంద్ర నగర్ ట్రాఫిక్ పోలీసులు పూడ్చివేశారు. ఈ చౌరస్తా లో లోతైన గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ప్రమాదాలకు గురువుతున్నారు. అక్కడే మైలార్దేవ్ పల్లి నుంచి కాటేదాన్ వైపు ఫ్రీ లెఫ్ట్ ఉండటం అక్కడ ఏర్పడిన గుంతల వల్ల వాహనాల వేగం తగ్గి ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుంది. ఈ సమస్యను గమనించిన రాజేంద్ర నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నర్సింహా గౌడ్, ట్రాఫిక్ ఏఎస్ఐ పరిమళ ఇతర ట్రాఫిక్ సిబ్బంది శుక్రవారం ట్రాక్టర్ లో మట్టి తెప్పించి రోడ్డు పై ఏర్పడిన గుంతలను పూడ్చి వేయించారు. జీ హెచ్ ఎం సి అధికారులు చేయాల్సిన పనులు ట్రాఫిక్ పోలీసులు చేయటంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.



# శాంతిసంఘ సమావేశం నిర్వహించిన సూర్యాపేట డిఎస్పి రవికుమార్

### ముఖ్య అతిథిగా హాజరైన సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ శ్రీనివాస్.

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :ఈనెల 7వ తారీకు నుండి నిర్వహించనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు గణేష్ మండపాల ఏర్పాట్లు గణేష్ విగ్రహాల ఏర్పాటు కు సంబంధించి పబ్లిక్ క్లబ్ నందు సూర్యాపేట డీఎస్పీ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణ శాంతి సంఘ సమావేశం జరిగినది. ఈ సమావేశం నందు సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ హాజరై మాట్లాడారు. భద్రతాపరంగా తీసుకోవాల్సిన ఏర్పాట్లు మొదల వంశాలపై సూర్యాపేట డిఎస్పి రవికుమార్ తోపాటు సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ శ్రీనివాస్ సూచనలు సలహాలను అందించారు. నవరాత్రుల సమయంలో శోభాయాత్ర సమయంలో విగ్రహాల ఏర్పాటు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మత పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులు సూచనలను చేశారు. సూర్యాపేట పట్టణంలో ప్రశాంత వాతావరణలో ఉత్సవాలు జరుగుతాయి, మత ఘర్షణలకు ఇక్కడ తావులేదు, ఆదర్శవంతమైన పట్టణం అని ఉత్సవ కమిటీ వారు తెలిపినారు. ఘర్షణలు లేని ఉత్సవ వాతావరణాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని, సోషల్ మీడియాలో వచ్చే వదంతలు నమ్మవద్దు అని, ఉత్సవ కమిటీలు ఎల్లప్పుడు మండపాల అందుబాటులో ఉండాలని కోరారు. ఇప్పటివరకు గణేష్ ఉత్సవాల సమయంలో ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకపోవడం చాలా సంతోషకరమైన విషయమని ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలని భవిష్యత్తులో కూడా ఎలాంటి సంఘటనలు జరగకుండా తమ వంతుగా ఉత్సవ కమిటీలు పాత్ర పోషించాలని కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ఠమైన పోలీసు భద్రత ఉంటుంది, నిమర్జనం అయ్యే వరకు ప్రతి గణేష్ మండపానికి 24 గంటలు భద్రత కల్పిస్తాం, సిఫ్ట్ ల వారీగా సిబ్బంది విధులు నిర్వహిస్తారు అన్నారు. ఉత్సవాలను ఒకరిపై ఒకరు పోటీ కోసం జరప వద్దని అందరూ కలిసిమెలిసి భక్తి భావంతో ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు. గణేష్ విగ్రహాల ఏర్పాటుకు మండపాల ఏర్పాటుకు ముందస్తుగా ఆన్లైన్ అనుమతులు తీసుకోవాలని కోరారు. ఎక్కడ ఏ విగ్రహం ఏర్పాటు చేశారనేది పోలీసు వారి దృష్టిలో ఉంటే భద్రత కల్పించడం సులువు అవుతుంది, సెక్టార్ల వారీగా పోలీస్ సిబ్బంది అనుక్షణం విధులు నిర్వహిస్తారని తెలిపారు. మండపాల ఏర్పాటు సమయంలో నాణ్యమైన సామాగ్రి ఉపయోగించాలి, మంచి కరెంట్ వైర్ ఉపయోగించాలి, మండపాల వద్ద ఫైర్ సేఫ్టీ కోసం నీటి బకెట్స్, ఇసుక బకెట్స్, వంట సోడా అందుబాటులో ఉంచుకోవాలి, ఉత్సవ కమిటీ అవారు అందుబాటులో ఉండాలి అని కోరారు. వివాదాస్పదమైన స్థలం లో



మండపాలు ఏర్పాటు చేయొద్దు, రోడ్లపై ఏర్పాటు చేయొద్దు, అలాగే పరమత మందిరాలకు, హాస్పటల్ లకు, స్కూల్స్ కు, వృద్ధాశ్రామాలకు దగ్గర మండపాలు ఏర్పాటు చేయొద్దు. సామాన్యులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలి. నిమర్జనం శోబాయాత్ర లో ఉపయోగించే వాహనం కండిషన్ లో ఉండాలి, పిల్లలను శోభాయాత్ర వాహనాలు ఎక్కించవద్దు అని కోరారు. లక్కీ డ్రాలు నిర్వహించవద్దు. డీజే లు పూర్తిగా నిషేదం డీజే లు పెట్టినా, ప్రోత్సహించిన కఠిన చర్యలు ఉంటాయని ఎస్పి హెచ్చరించారు. బానా సంచా నిషేదం. భక్తి పాటలు ప్రసారం చేయాలి, రాత్రి 10 గంటల తర్వాత మైక్ లు పెట్టవద్దు అని విజ్ఞప్తి చేశారు. మట్టి గణేష్ ను ఏర్పాటు చేయడం పర్యావరణానికి మంచిది అని కోరారు. సోషల్ మీడియాలో వచ్చే అదంతాలను, తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దు, తప్పుడు సమాచారంతో ఎవ్వరూ ఉద్రేకానికి లోనై చట్ట ఉల్లంఘనకు పాల్పడవద్దు, ఏదైనా ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు. అన్నీ శాఖల సమన్వయంతో ముందుకు వెళతాము అన్నారు.పర్యావరణ రక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని మట్టి విగ్రహాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఉత్సవాల నిర్వహణలో ప్లాస్టిక్ ను వినియోగించవద్దని కోరారు. అధికారులు ఉత్సవ కమిటీలు సమన్వయంతో పని చేయాలని ఉత్సవాలను ప్రశాంతంగా జరపాలని అన్నారు ఉత్సవాలలో శానిటేషన్ విభాగం చాలా ముఖ్యమైనదని అన్ని విగ్రహాల వద్ద శానిటేషన్ చర్యలు తీసుకుంటాం,నిమర్జన ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాట్లు, గజ ఈతగాల్లు అందుబాటులో పెట్టడం, శానిటేషన్ చేయడం.ఈ సమావేశం నందు సూర్యాపేట పట్న మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, కౌన్సిలర్లు తాహెర్ పాషా, కక్కిరేణి శ్రీనివాస్, పుర ప్రముఖులు ఆకుల లవకుశ, వల్దాస్ జానీ, గందూరి రమేష్, జటోత్ మకట్లాల్, బైరు వెంకన్న,సీఐ రాజశేఖర్,రూరల్ సీఐ సురేందర్ రెడ్డి,పట్టణా మతాల పెద్దలు, పౌరులు,విద్యుత్ శాఖ, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు అందుకున్న గాదే జోసెఫ్ బేబి కి సన్మానం

అక్షరవిజేత, తరిగొప్పుల :నిరంతరం విద్యార్థుల ఎదుగుదలనే ధ్యేయంగా తపించే, విలువలతో కూడిన జీవితం,ఉన్నత క్రమశిక్షణ కలిగి స్వచ్ఛ భారత్, బడిబాట,హరితహారం, మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ , సైబర్ అవేర్నెస్, నేషనల్ గ్రీన్ క్రాప్ వంటి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్న స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గణిత స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న గాదె జోసెఫ్ బేబీ కు తెలంగాణ ప్రభుత్వం జనగామ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను గురువారం జనగామ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష, జిల్లా విద్యాశాఖ అధికారి కే రాము చేతుల మీదుగా శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. జిల్లా విద్యాశాఖచే ఘనంగా సన్మానించబడిన గాదే జోసెఫ్ బేబీకి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పూలమాల, శాలువాతో సన్మానం చేశారు. తనను సన్మానించిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకి జోసెఫ్ బేబీ ధన్యవాదాలు తెలియజేశారు.



## హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలోని డీజే

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :
యజమానులకు కౌన్సెలింగ్ ఇచ్చి ముందస్తు గా తహసీల్దార్ ముందు 17 మందిని బైండోవర్ చేసిన హుజూర్ నగర్ సీఐ .%+%. చరమంద రాజు . ఈ సందర్భంగా సీఐ మాట్లాడుచూ సర్కిల్ పరిధిలో డీజే లకు ఎలాంటి పర్మిషన్ లేదని, ఒకవేళ ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి డిజే పెట్టినట్లైతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని డీజే బాక్స్ లను సీజ్ చేసి గౌరవ కోర్ట్ లో అప్పగిస్తాము,అలాగే వినాయక చవితి విగ్రహం ప్రతిష్టించే ప్రతి ఒక్కరూ,తప్పని సరిగా, పోలీస్ వారి అనుమతి తీసుకోవాలని, అప్లై చేసిన క్యూ ఆర్ కాగితాలు మండపం వద్ద తప్పని సరిగా కలిగి ఉండాలని సర్కిల్ పరిధిలోని వినాయక కమిటీ వారు పోలీస్ వారికి సహకరించి, భక్తి శ్రద్ధలతో పండగ జరుపుకోవాలని కోరినారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# సింగూర్ డ్యాం నుండి నీటి విడుదలతో ఇంకా జలదిగ్బంధంలోనే ఏడుపాయల

### ఏడుపాయల్లో ఉధృతంగా పరవళ్లు తొక్కుతున్న మంజీర

**అక్షరవిజేత,పాపన్నపేట**సింగూరు నుండి రెండు గేట్లు తెరవడంతో నీరు ఉదృతంగా రావడంతో శ్రీ ఏడుపాయల వన దుర్గ దేవి ఆలయం ఇంకా జలదిగ్బంధంలో ఉంది. శుక్రవారం ఆలయంలో ముందు నుండి ఉదృతంగా నీరు వస్తుండడంతో మంజీర పరవళు తొక్కుతుంది. ఘణపురం వనదుర్గ ప్రాజెక్టు పై నుండి మంజీర పరవళ్లు తొక్కుతూ ఉదృతంగా ప్రవహిస్తుంది. సింగూర్ డ్యాం నుండి రెండు గేట్లను ఎత్తి నీరు విడుదల చేయగా, ఇక్కడ ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఏడుపాయల్లో మంజీర గలగల పారుతూ పొంగిపొర్లుతూ ఉదృతంగా ప్రవహిస్తుంది. ప్రాజెక్టు పై నుండి మంజీరా పరవళ్లు తొక్కుతూ నిజాంసాగర్ వైపు పరుగులిడుతూ దుర్గాదేవి అమ్మవారి ఆలయం ముందు నుండి ఉధృతంగా నీరు ప్రవహిస్తుంది. ఎల్లాపూర్ బ్రిడ్జి కింది నుండి మంజీర ప్రవహిస్తోంది. మంజీర పరివాహక ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలయ ఈఓ చంద్రశేఖర్, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,ఇరిగేషన్ ,రెవిన్యూ, పోలీస్, దేవాదాయ శాఖ అధికారులు సూచించారు. ఏడు పాయలకు వచ్చే భక్తులు రాజగోపురం వద్ద ఏర్పాటు చేసిన ఉత్సవమూర్తి వన దుర్గాదేవిని దర్శించుకొని పూజలు నిర్వహించుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.



# టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** గౌడ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించడం పట్ల గౌడ సంక్షేమ సంఘం నాయకులు రంగు ముత్యంరాజు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం నిర్ణయం గౌడ సామాజిక వర్గానికి గౌరవాన్నిచ్చే విధంగా ఉందని అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ నియామకం గౌడ సామాజిక వర్గం ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందన్నారు. మహేష్ కుమార్ గౌడ్ వివాదరహిత నాయకుడిగా, కాంగ్రెస్ పార్టీలో అత్యంత చురుకైన నాయకులలో ఒకరిగా ఉన్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నియామకంలో కీలక పాత్ర పోషించినందుకు తెలంగాణ వ్యాప్తంగా గౌడ సంఘాల తరపున కృతజ్ఞతలు



తెలిపారు. ఈ నియామకం గౌడ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతను మరింతగా పెంచుతుందని అన్నారు .మహేష్ కుమార్ గౌడ్ నియామకానికి విశేష కృషి చేసిన ఏ ఐ సి సి అగ్ర నేత రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గౌడ సామాజిక వర్గం తరపున రాహుల్ గాంధీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# వినాయక చవితి శుభాకాంక్షలు.

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :** వినాయక చవితిని పురస్కరించుకొని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలూ చేసే ప్రతి కార్యం విజయంతం కావాలని ఆకాంక్షించారు. అంతే కాకుండా భారీ వర్షాల వల్ల నష్టపోయిన ప్రజలు, రైతులు త్వరగా కోలుకోవాలని ఆ గణనాధున్ని కోరుకుంటున్నట్టు మంత్రి



తెలిపారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వినాయక చవితి పండుగను ప్రజలంతా తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు.

**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :** వినాయక చవితి సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయకుడు సర్వవిఘ్నాలను తొలగించి జిల్లా ప్రజలకు మంచి చేకూర్చాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలని



ఆకాంక్షించారు. వినాయక చవితిని పురస్కరించుకొని ప్రజలందరూ మట్టి గణపతులను పూజించాలని, ప్రజలు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో దంచికొట్టిన భారీ వర్షం

**అక్షర విజేత రాజేంద్రనగర్** రాజేంద్రనగర్ లో ఇటీవలే కురిసిన భారీ వర్షాలతో తడిసి ముద్దైన రాజేంద్రనగర్ నియోజకవర్గం లో మళ్లీ భారీ వర్షం కురుస్తోంది. సాయంత్రం 5 గంటల సమయంలో వాన ఆరంభమైంది. నగరవ్యాప్తంగా వర్షం పడుతోంది. ఆరంగర్ శివరాంపల్లి ఉప్పర్ పల్లి అత్తాపూర్ ప్రాంతాల్లో కుండపోత వర్షం పడుతోంది. సన్ సిటీ బండ్లగూడ నార్సింగి మణికొండ మైలార్ దేవ్ పల్లి కాటేదాన్ బాబుల్ రెడ్డి నగర్ కూడా వర్షం కురుస్తోంది. సాయంత్రం 5 గంటల వరకు వాతావరణం కాస్త పొడిగానే కనిపించింది. అయితే ఒక్కసారిగా మార్పు వచ్చింది. ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఉదయం ఎండగా ఉన్నప్పటికీ సాయంత్రానికి




పరిస్థితి మొత్తం మారిపోయింది. ఉప్పర్ పల్లి పిల్లర్ నెంబర్ 193 దగ్గర మళ్లీ మొదలైన ట్రాఫిక్ కష్టాలు అనూహ్యంగా భారీ వర్షం పడుతుండడంతో రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి లో మళ్లీ ట్రాఫిక్ సమస్య మొదలైంది. ఎక్కడికక్కడ రోడ్లపై వరద పారుతుండడంతో వాహనదారులు నెమ్మదిగా వెళ్లాల్సి వస్తోంది. ముఖ్యంగా ఉద్యోగులు, కాలేజీ విద్యార్థులు ఇంటికి వెళ్లే సమయం కావడంతో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంది. మరోవైపు రేపు శనివారం వినాయక చవితి నేపథ్యంలో ఆ సందడి కూడా నగరంలో కనిపిస్తోంది. ఇందుకు సంబంధించిన పనులకు కూడా వర్షం ఆటంకంగా మారింది

# మహానేత విగ్రహావిష్కరణ చేసిన మాజి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ.

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** మాజి సర్పంచ్ గోవింద్




ముసిలయ్య సేవలు ఎప్పటికి గుర్తుండి పోతాయని అన్నారు మాజి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్..శుక్రవారం నందిగామ మండలంలోని నర్సప్పగూడ గ్రామంలో కీర్తిశేషులు స్వర్గీయ మాజీ సర్పంచ్ గోవిందు ముసలయ్య విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ,,,గ్రామంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు ఎన్నో సేవలు చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,గ్రామ తాజా మాజి సర్పంచ్ తో పాటు గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులకు ఎన్ సిసి సర్టిఫికెట్ల పంపిణీ



**అక్షరవిజేత,పాపన్నపేట** మండల కేంద్రమైన పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ సిసి ఏ సర్టిఫికెట్లను ఎన్ సిసి సిటిఓ ప్రవీణ్ కుమార్ శుక్రవారం పంపిణీ చేశారు. సుమారు 50 మంది విద్యార్థులకు వీటిని అందజేశారు. ఇటీవల నిర్వహించిన ఎన్సిసి ఏ సర్టిఫికెట్ పరీక్షలో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు వీటిని అందజేశారు.

# ముస్తాబవుతున్న యోగి గణేష్

**అక్షరవిజేత,కంగ్టి :**వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ, నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా అంటూ భక్తుల నుండి ప్రధమ పూజలు అందుకునే గణనాధుడు చవితి వేడుకలకు కంగ్టిలోని యోగి గణేష్ సర్వాంగ సుందరంగా సిద్ధం అవుతున్నాడు. వినాయక చవితి పండుగ సందర్భంగా కంగ్టి లోని యోగి గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణనాధుని కోసం మండలని అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా యోగి గణేష్ ని వినాయక చవితి ఉత్సవాల కోసం ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. 1996 నుండి 28 సంవత్సరాలుగా యోగి గణేష్ ఆధ్వర్యంలో వినాయకుడి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని యోగి గణేష్ అధ్యక్షుడు సతీష్ రెడ్డి తెలిపారు..

